teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 423 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 4 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ఆన్‌లైన్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తుల ప్రక్రియ

### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

### ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైట్

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్‌ను https//cmrf.telangana.gov.in ను సీఎం సచివాలయంలో

మిగతా 2 లో






## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ జులై 8కి వాయిదా

.. వివరాలు 2లో



## బాసర ఆర్జీయూకేటీకు ఎంపికైన తొలి జాబితా విడుదల

.. వివరాలు 2లో



## జూలై 25 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

### తదుపరి విచారణ జులై 25కి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా

న్యూ ఢిల్లీ, జులై 03 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లిక్కర్ ఈడి కేసులో జూలై 25 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించడం జరిగింది. బుధవారంతో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీ ముగిసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు కవితను జైలు అధికారులు హాజరుపరిచారు. తదుపరి కేసు విచారణ జూలై 25 కి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది. ఢిల్లీ మద్యం విధానం

మిగతా 2 లో

# నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్

### "విద్యార్థి సంఘాల" పిలుపు

### నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణకు డిమాండ్
### విద్యార్థులు తరగతులు బహిష్కరించి నిరసన చేయాలని పిలుపు

దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు గురువారం స్కూళ్లు అండ్ కాలేజీలు బంద్ కు పిలుపునిచ్చాయి. నీట్, నెట్ పరీక్షల లీకేజీపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడిఎస్యూ, పీడిఎస్ఓ, ఎన్ఎస్యూఐ విద్యార్థి సంఘాలు దేశ వ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చాయి.

తెలంగాణ బ్యూరో, జులై 03 (తీన్మార్ న్యూస్): అసమర్థంగా పరీక్షలు నిర్వహిస్తున్న ఎన్టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థులంతా బంద్‌లో పాల్గొని, తరగతులు బహిష్కరించి ర్యాలీలు, నిరసనలు తెలియజేయాలని కోరాయి. గత ఐదేళ్లలో

మిగతా 2 లో








### చారిత్రక కట్టడాలపై రాష్ట్ర

# సర్కార్ ఫోకస్

### పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బల్దియా అధికారులు ప్లాన్

### పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించేలా నిర్ణయం

సిటీలోని వారసత్వ సంపదను పరిరక్షిస్తూ పర్యాటకంగా డెవలప్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు బల్దియా ఫోకస్ చేసింది. వారసత్వ కట్టడాలు, బ్రిడ్జిలు, బావులను అందంగా ముస్తాబు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది. రాష్ట్ర సర్కార్ ఆదేశాలతో నివేదికను రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమవగా తొందరలోనే పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారు.

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): ఇప్పటికే మూసీ రివర్ డెవలప్ మెంట్ పై రాష్ట్ర సర్కారు స్పెషల్ ఫోకస్ పెట్టింది. 1930 వరకు మంచినీటిని అందించిన హుస్సేన్ సాగర్ ఇప్పుడెలా తయారైందో తెలిసిందే. ఇలాంటివి సిటీలో 360 వారసత్వ కట్టడాలు ఉండగా హెచ్ఎండీఏ పరిధిలో మరో160 వరకు ఉన్నట్లు నిపుణులు తెలిపారు. 500 ఏండ్ల కిందటి భవనాలు ఎన్నో ఉన్నాయి. బన్సీలాల్ పేట మెట్ల బావి తరహాలోనే మిగతా ప్రాంతాల్లో గుర్తించి తీర్చిదిద్దనున్నారు. ఇప్పటికే గుడిమల్కాపూర్ లో మెట్ల బావి పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు బ్రిడ్జిలు కూడా అభివృద్ధి

మిగతా 2 లో

### 100 కిలోల ఆపై గంజాయి సమాచారంకు

# రూ. 2 లక్షల బహుమతి

### రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్స్ కీలక నిర్ణయం

తెలంగాణ బ్యూరో, జులై 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించడానికి తెలంగాణ నార్కోటిక్స్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. 100 కిలోల కంటే ఎక్కువ గంజాయి స్మగ్లింగ్ గురించి సమాచారం ఇచ్చిన వారికి రూ. 2 లక్షల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. సమాచారం ఇవ్వాలి అనుకున్నవాళ్లు 8712671111 నంబర్‌కు కాల్ చేయాలని పోలీసులు సూచించారు. డ్రగ్స్, సైబర్ నేరాలను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని, అందుకోసం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా విస్తృత ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరిన సంగతి తెలిసిందే. డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో భాగస్వామి అయిన మెగాస్టార్ చిరంజీవిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయనలా హీరో, హీరోయిన్లు

మిగతా 2 లో

### పంద్రాగస్టులోపు రూ. 2లక్షలు

# రుణమాఫీ చేసి తీరుతాం

### అనుకున్న సమయం కంటే ముందే గ్యారెంటీలు అమలు చేశాం:భట్టి

### రుణమాఫీపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రుణమాఫీకి కసరత్తు చేస్తుంది. ఈ క్రమంలో రుణమాఫీపై కాంగ్రెస్ సీనియర్ నేత, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ త్వరలోనే చేస్తామని చెప్పారు. పంద్రాగస్టులోపు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేసి తీరుతామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు చెప్పిన విషయం తెలిసిందే. ఇక, అనుకున్న సమయం కంటే ముందే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని భట్టి అన్నారు. గత

మిగతా 2 లో



## ఉద్యోగుల సాధారణ బదిలీలకు పచ్చజెండా ఊపిన ప్రభుత్వం

### జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌పై నిషేధం ఎత్తివేస్తూ సీఎస్ ఉత్తర్వులు

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల సాధారణ బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. జనరల్ ట్రాన్స్‌ఫర్‌లపై నిషేధం ఎత్తివేస్తూ సీఎస్ శాంతికుమారి

మిగతా 2 లో



### ఐటీ కారిడార్ పై టీజీఎస్ఆర్టీసీ ఎండీ

# సజ్జనార్ ఫోకస్

### ఆర్టీసీని మరింత మెరుగుపరిచేందుకు వినూత్న ప్రయోగాలు

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): ఆర్టీసీని మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో సంస్థలో వినూత్న ప్రయోగాలు చేస్తున్న టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తాజాగా ఐటీ కారిడార్ పై ఫోకస్ పెట్టారు. ఐటీ కారిడార్ లో మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలు

మిగతా 2 లో




## విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును కలవనున్న ప్రధాని

న్యూ ఢిల్లీ, జులై 03 (తీన్మార్ న్యూస్): కరేబియన్ గడ్డపై విశ్వ విజేతగా నిలిచి దేశ ప్రతిష్టను మరో మెట్టు ఎక్కించిన భారత క్రికెట్ జట్టును ప్రధాని నరేంద్ర మోడీ కలవనున్నారు. ఆటగాళ్లతో ప్రత్యేకంగా సమావేశమై చారిత్రాత్మక, చిరస్మరణీయ విజయానికి కారణమైన వారికి అభినందనలు

మిగతా 2 లో

# ఆలయాల మీద సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాట్లు

భద్రకాళి, యాదగిరిగుట్టపై ఇన్‌స్టాల్ కార్యాచరణ వేగవంతం చేయాలి

కార్యాచరణకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు

ఆలయ భూములు, బోనాల జాతరపై రివ్యూ



# నేడు దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్



మొదటి పేజీ తరువాయి

మొత్తం 65 పేపర్ లీకేజీ ఘటనలు జరిగాయి, పదేళ్లుగా దేశ వ్యాప్తంగా అన్ని పరీక్షా పేపర్లు లీకేజీలు అయ్యి దేశ వ్యాప్తంగా విద్యార్థులు, అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థి సంఘాలు ఆరోయించాయి. దీంతో విద్యార్థి సంఘాలు విద్యా వ్యవస్థలపై మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోనూ ఈ బంద్ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కళాశాలలు నేడు స్వచ్ఛందంగా మూసి వేయాలని విద్యార్థి సంఘ నేతలు కోరారు.

# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ జూలై 8కి వాయిదా

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణను జూలై 8కి వాయిదా వేసింది హైకోర్టు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకానంద, కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఎమ్మెల్యేలు దానం నాగేదందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్లో కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అనర్హతపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పులున్నా పరిగణలోకి తీసుకోవడంలేదన్నారు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు. అయితే ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను జులై 8కి వాయిదా వేసింది.

**32కి చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య**

ఇప్పటి వరకు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య 32కి చేరింది

# బాసర ఆర్జీయూకేటీకు ఎంపికైన తొలి జాబితా విడుదల

బాసర, జులై 03 (తీన్మార్ న్యూస్): బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు సంబంధించి ఎంపికైన విద్యార్థుల తొలి జాబితా విడుదలైంది. ఓపెన్ కేటగిరిలో ఐదుగురు విద్యార్థులు, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 184 మంది, బీసీ - ఏ కేటగిరిలో 139, బీసీ - బీ కేటగిరిలో 338, బీసీ - సీ కేటగిరిలో 14, బీసీ - డీ కేటగిరిలో 283, బీసీ -ఈ కేటగిరిలో 65, ఎస్సీ కేటగిరిలో 229, ఎస్టీ కేటగిరిలో 147 మంది ఎంపికయ్యారు. వీరిలో 976 మంది బాలికలు, 428 మంది బాలురు ఉన్నారు. మొత్తం 1404 సీట్లకు ఎంపిక ప్రక్రియ పూర్తయింది. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నుంచి 330 మంది, నిజామాబాద్ నుంచి 157, సంగారెడ్డి జిల్లా నుంచి 132 మంది ఎంపిక కాగా, అత్యల్పంగా వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచి ఒక్కొక్కరి చొప్పున ఎంపికయ్యారు. తొలి జాబితాలో సీట్లు పొందిన విద్యార్థులకు ఈ నెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. సీరియల్ నంబర్ 1 నుంచి 500 వరకు 8వ తేదీన, 501 నుంచి 1000 వరకు 9వ తేదీన, 1001 నుంచి 1404 వరకు 10వ తేదీన కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. తదితర వివరాలు, జాబితా కోసం www.rgukt.ac.in అనే వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు.

# జూలై 25 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

మొదటి పేజీ తరువాయి

కుంభకోణంలో అరెస్టయి తిహాడ్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ దొరుకుతుందన్న ఆశలు అడియాసలుగానే మారుతున్నాయి. అయితే కవిత ఈడీ, సీబీఐ కేసులకు సంబంధించి ఆమె పెట్టుకున్న బెయిల్ పిటిషన్లను ఈ నెల 1న ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చిన విషయం తెలిసిందే. మహిళ అనే కారణంతో కవితపై సానుభూతి చూపలేమని కోర్టు స్పష్టం చేసింది. ఒక విద్యావంతురాలిగా పలుకుబడి కలిగిన మహిళగా ఆమె చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విషయాన్ని గుర్తుంచుకోవాలని ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యానించింది. కాబట్టి ఈ కేసులో కవిత పాత్రతో పాటు ఆమెకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాల ఆధారంగా ఆమెకు బెయిల్ ఇవ్వాలా వద్దా.. అనే నిర్ణయముంటుందని వెల్లడించింది. ఈడీ సేకరించిన సాక్ష్యాలను బట్టి ఢిల్లీలో కొత్త మద్యం విధానం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కవిత కూడా ఒకరని ఈ కేసులో మరికొందరు నిందితులు కూడా ఆమె తరఫునే పనిచేశారని తేలిందని హైకోర్టు పేర్కొంది. ఫలితంగా ఆమెను ఓ నిస్సహాయ మహిళగా భావించలేమని కోర్టు స్పష్టం చేస్తూ ఆమె బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.

# ఉద్యోగుల సాధారణ బదిలీలకు పచ్చజెండా ఊపిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5 నుంచి 20 వరకు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొదలుకానుంది. సాధారణ బదిలీల విషయంలో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అన్ని విభాగాల్లోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విశ్వవిజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును కలవనున్న ప్రధాని

మొదటి పేజీ తరువాయి

తెలియజేయనున్నారు. ఇప్పటికే అందుకు ముహూర్తం కూడా ఖరారైంది. ఉదయం 11 గంటలకు రోహిత్ సేనతో మోడీ సమావేశం కానున్నారు. బెరిల్ హరికేన్ ప్రభావంతో బార్బడోస్‌లో చిక్కుకుపోయిన భారత క్రికెట్ బృందం ఎట్టకేలకు స్వదేశానికి బయల్దేరింది. బీసీసీఐ ఏర్పాటు చేసిన స్పెషల్ ఫ్లైట్‌లో వీరు భారత్‌కు పయనమయ్యారు. ఈ విమానం ఉదయం 6 గంటలకల్లా ఢిల్లీ చేరుకుంటారు. వీరు రాజధాని నగరంలో అడుగుటపెట్టాక, కాలకృత్యాలు తీర్చుకున్నాక ప్రధానితో సమావేశం జరగనుంది.

**అప్పుడు ఓదార్పు**

కాగా, గతేడాది వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో టీమిండియా ఓడిపోయిన అనంతరం మోడీ భారత డ్రెస్సింగ్ రూమ్‌ను సందర్శించారు. ఆ సమయంలో ఆటగాళ్లను ఓదార్చి వారిలో ధైర్యాన్ని నూరిపోశారు. అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకేరోజు రెండు సాధారణ ప్రసవాలు

- ఒకే స్టాఫ్ నర్సుతో విధులలో ఇక్కట్లు
- కేంద్రంలో సిబ్బంది కొరతతో ఇబ్బందులు
- స్టాఫ్ నర్సులను నియమిస్తే మరిన్ని సత్ఫలితాలు : డా. నాగిని



నేరేడుచర్ల, జులై 03 (తీన్మార్ న్యూస్): ఒకే రోజు నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు సాధారణ కాన్పులు నిర్వహించారు. ఫాతిమా, చింతమల్ల స్వాతి అను మహిళలకు లకు స్టాఫ్ నర్స్ స్వాతి బుధవారం సాధారణ కాన్పు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి నాగిని మాట్లాడుతూ కేంద్రంలో సాధారణ ప్రసవాలు అయ్యే విదంగా చూస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్స్ లకు గాను ప్రస్తుతము ఒక స్టాఫ్ నర్స్ మాత్రమే ఉన్నారని ఒక స్టాఫ్ నర్స్ తో సాధారణ కాన్పులు నిర్వహించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నదని, ఉన్నతధికారులు చొరవ తీసుకొని నేరేడుచర్ల ఆరోగ్య కేంద్రానికి మరో ఇద్దరు స్టాఫ్ నర్స్ లను వెంటనే నియమించాలని కోరారు. మరో ఇద్దరు స్టాఫ్ నర్స్ లను నియమించినట్లయితే ఇంకా ఎక్కువ సాధారణ కాన్పులు చేయడానికి అవకాశం ఉంటుందని ప్రస్తుతం ఉన్న ఒక స్టాఫ్ నర్స్ పని, భారం ఎక్కువగా ఉన్నప్పటికీ తను 24/7 అందుబాటులో ఉంటూ కాన్పులు చేస్తున్నారన్నారు. ఇద్దరు స్టాఫ్ నర్స్ లను వెంటనే నియమించాలని జిల్లా అధికారులను నేరేడుచర్ల ప్రాథమిక హాస్పిటల్ కు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# డాక్టర్ రాహుల్యరెడ్డి పైన అట్రాసిటీ నమోదు చేయాలి

- అనుచిత వ్యాఖ్యలకు ఉమాదేవి హాస్పిటల్ ని సీజ్ చేయాలి
- మంద సురేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు



పరకాల, జులై 03 (తీన్మార్ న్యూస్): బుధవారం పరకాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ మాట్లాడుతూ పరకాల పట్టణంలో నిర్వహిస్తున్న ఉమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో దళితులపైన కించపరిచే విధంగా డాక్టర్ రాహుల్యా రెడ్డి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతి హాస్పిటల్ కి పేదవాళ్లు, ధనికులు వస్తూఉంటారు, ఇలాంటి సమయంలో డబ్బులు కట్టలేని పరిస్థితులలో కొంత రాయితీ ఇవ్వమని పేదవాళ్లు కోరడం సహజం, ఇలా కోరిన సందర్భంలో చేతనైతే సాయం చేయాలి తప్ప కించపరిచే విధంగా దళితుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం వైద్య వృత్తికి అవమానం. అంతేకాకుండా డాక్టర్ స్థాయిలో ఉండి పేషెంట్ తోనే డబ్బులు కట్టమని ఇబ్బంది పెట్టడం కట్టకపోతే నిర్దాక్షిణ్యంగా డిస్చార్జ్ చేస్తామని చెప్పడం మానసికంగా ఇబ్బంది పెట్టడం లాంటివి చేసిన డాక్టర్ రాహుల్ రెడ్డి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తక్షణమే నమోదు చేసి అదే విధంగా డబ్బులను సంపాదించడమే ధ్యేయంగా వైద్యంతో వ్యాపారం చేస్తున్న ఈ ఉమాదేవి హాస్పటల్ నీ సీజ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు సురేష్. అదేవిధంగా పేద దళిత వర్గాలకు సంబంధించిన పేషంట్ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన డాక్టర్ రాహుల్యా రెడ్డి గుర్తింపును రద్దు చేయాలని కూడా ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఆలయాల మీద సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాట్లు

హైదరాబాద్, జులై 03 (తీన్మార్ న్యూస్): ఆలయాల మీద సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటును పరిశీలించాలని అధికారులను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ముందుగా వరంగల్‌లోని భద్రకాళి ఆలయం, యాదగిరిగుట్ట టెంపుల్‌పై ఎన్టీపీసీ ఆధ్వర్యంలో సోలార్‌రూఫ్ టాప్ ల ఏర్పాటు దిశగా కార్యాచరణ స్పీడప్ చేయాలన్నారు. దీంతో ఆలయానికి అవసరమైన కరెంట్ ఫ్రీగా లభిస్తుందని, ఆదాయం కూడా సమకూరుతుందని అన్నారు. ఆ నిధులను టెంపుల్ డెవలప్‌మెంట్‌కు కోసం ఉపయోగించుకోవచ్చని చెప్పారు. ఆలయ భూముల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, బోనాల ఉత్సవాలు, కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) నిధులతో పాటు మరికొన్ని అంశాలపై సెక్రటేరియెట్‌లో మంత్రి సురేఖ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను అనుసరించి పంచాయతీరాజ్ శాఖ, రెడ్కో, డిస్కమ్స్‌తో చర్చించి సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు గైడ్‌లైన్స్ రూపొందించాలి. ఆదాయం లేని, శిథిలావస్థకు చేరుకున్న ఆలయాల అభివృద్ధికి కామన్ గుడ్ ఫండ్స్ ఖర్చు చేయాలి. తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో) సహకారంతో సాగులో లేని భూముల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు గైడ్‌లైన్స్ తయారు చేయాలి'అని తెలిపారు.

**హెడ్ ఆఫ్ అకౌంట్ పోస్టు క్రియేట్ చేయండి**

సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు రాష్ట్ర వ్యాప్తంగా అవకాశం ఉన్న దేవాదాయ భూముల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. కామన్ గుడ్ ఫండ్స్ ఖర్చుల విషయంలో పారదర్శకత కోసం హెడ్ ఆఫ్ అకౌంట్ పోస్టును క్రియేట్ చేయాలి. ఆలయాల అభివృద్ధి, దేవాదాయ భూముల పరిరక్షణ, భద్రత, రెనోవేషన్, కల్యాణ మండపాల నిర్మాణం, ఆలయాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు ఈ నిధులు ఖర్చు చేయాలి. దేవాదాయ శాఖలో ఏండ్లుగా ప్రమోషన్‌కు నోచుకోని ఉద్యోగులతో పాటు బదిలీల విషయంలో త్వరలోనే గైడ్‌లైన్స్ ప్రకటిస్తాం. ఎండోమెంట్ పరిధిలోని భూములు, షాపుల లీజ్‌లకు సంబంధించి పాత మార్గదర్శకాలకు సవరణలు చేయాలి. కొత్త గైడ్ లైన్స్ రూపొందించాలి అని తెలిపారు. భక్తుల నుంచి స్వీకరించిన కానుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు.

**తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా బోనాలు**

బోనాల జాతర నేపథ్యంలో ఆలయాలను అందంగా ముస్తాబు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు రాకుండా చూడాలి. తెలంగాణ సంస్కృతి చాటేలా కార్యక్రమాలను నిర్వహించాలి. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి బోనాల పోస్టర్, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తాం. గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద సీజీఎఫ్‌కు రూ.150 కోట్లు కేటాయించాలని రేవంత్‌ను కోరుతాం. బోనాల నేపథ్యంలో ఆలయాలకు నిధులు రిలీజ్ చేయడం ప్రారంభించాలి అని మంత్రి అన్నారు. రివ్యూ మీటింగ్‌లో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, అడిషనల్ కమిషనర్ లు జ్యోతి, కృష్ణవేణి, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.


# చారిత్రక కట్టడాలపై రాష్ట్ర సర్కార్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి

చేస్తుండగా ముసారంబాగ్ బ్రిడ్జి నిర్మాణంలో ఉంది. ఇలాంటివాటిపై బల్దియా పూర్తిస్థాయి-ంలో ఫోకస్ పెట్టింది.

**భావితరాలకు అందించేలా**

వారసత్వ సంపదను పరిరక్షిస్తూ, భావితరాలకు అందించే సంకల్పంతో చర్యలకు బల్దియా సిద్ధమైంది. రూ.18.33 కోట్లతో మోజం జాహి మార్కెట్, మౌలాలి కామన్, క్లాక్ టవర్ సుందరీకరణ పనులు చేసింది. చార్మినార్ పెడిస్ట్రియన్ కింద చేపట్టిన వివిధ అసంపూర్తి పనులను పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. చార్మినార్ చుట్టు రాణి గంజ్ కమాన్, షేక్ ఫయిజ్ కమాన్, చట్ట బజార్ కమాన్, దివాన్ దేవుడి కమాన్, దబీర్ పూర్ కమాన్, హుస్సేనీ అలం ఆరు కమాన్ల పునర్నిర్మాణం, పునరుద్ధరణ పనులకు ఇప్పటికే ప్రతిపాదించారు. ముర్గి చౌక్, సర్దార్ మహల్ పనులు కూడా చేపట్టనున్నారు. వీటిని



ఇదివరకే చేపట్టాల్సిన పనులు కాగా ఇప్పుడు వీటితో పాటు మిగతా వాటిని కూడా అభివృద్ధి చేస్తారు. మొత్తంగా వారసత్వ ప్రాంతాలకు హంగులు అద్దుతారు.

**గత సర్కారు పట్టించుకోలే**

వారసత్వ కట్టడాలను పరిరక్షిస్తూ అభివృద్ధి చేస్తామని గత సర్కార్ చెప్పింది. ఇందులో భాగంగా హుస్సేన్ సాగర్ నీటిని కొబ్బరి నీళ్ల లెక్క మారుస్తామని ప్రకటించి చేయలేకపోయింది. నాంపల్లి సరాయిని కూడా చేయనేలేదు. 2021 డిసెంబర్ లో నాంపల్లి సరాయి పక్కన రూ. 11 కోట్లలో 187 మందికి వసతి కల్పించేలా భవనం నిర్మించేందుకు బల్దియా స్టాండింగ్ కమిటీ అప్రూవల్ లభించినా పనులైతే చేయలేదు. ఇప్పుడా పరిస్థితి లేకుండా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. చారిత్రక కట్టడాల పరిరక్షణకు గ్రేటర్ హైదరాబాద్ హెరిటేజ్ కమిటీ (జీహెచ్ హెచ్ సీ) కూడా యాక్టివ్ కానుంది. చారిత్రక కట్టడాల సమీప ప్రాంతాల్లోని అక్రమణలను తొలగించడంతో పాటు హెరిటేజ్ యాక్ట్ 22 ఆఫ్ 2017 మేరకు చర్యలు తీసుకోవాలని గతంలోనే నిర్ణయం తీసుకుంది. కమిటీ చైర్మన్ గా బల్దియా కమిషనర్, జీహెచ్ హెచ్ సీ సభ్యులుగా కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కమిటీ సమావేశాలు కూడా నిర్వహించే చాన్స్ ఉంది. వారసత్వ కట్టడాలతో పాటు పరిసర ప్రాంతాల పరిరక్షణ చర్యల్లో భాగంగా ఆక్రమణలను తొలగించడంతో పాటు హెరిటేజ్ ప్రాంతాలను పరిశుభ్ర పరిచి, నిర్వహణకు చర్యలు తీసుకోనుంది.

# ఆన్‌లైన్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తుల ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి

ప్రారంభించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ నెల 15 తర్వాత నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తారు. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు.

# 100 కిలోల ఆపై గంజాయి సమాచారంకు రూ. 2 లక్షల బహుమతి

మొదటి పేజీ తరువాయి


స్వచ్ఛందంగా ముందుకొచ్చి పౌరులకు అవగాహన కల్పించాలని కోరారు. మీడియా ఫోకస్ రాజకీయ అంశాలకే పరిమితం కాకూడదని, డ్రగ్స్, సైబర్ నేరాలపైనా దృష్టిసారించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ యజ్ఞం విజయవంతమయ్యేందుకు పౌరసంబంధాలశాఖ, పోలీసు, ఎక్సైజ్, ఫైర్, థియేటర్ యజమానులు, సినిమా ప్రముఖులు, మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై చిత్తశుద్ధితో పనిచేసే పోలీసులకు పదోన్నతులు, రివార్డులు ఇస్తామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్స్, డ్రగ్సేనని సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన నేరాలు, చిన్నారులపై అఘాయిత్యాలు డ్రగ్స్ మత్తులో జరిగినవేనని పేర్కొన్నారు. ఉద్యమాలకు కేరాఫ్‌గా ఉన్న తెలంగాణ డ్రగ్స్‌కు బానిస కావొద్దని పిలుపునిచ్చారు.

# పంద్రాగస్ట్‌లోపు రూ.2లక్షలు రుణమాఫీ చేసి తీరుతాం

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి ఐదేండ్లలో కూడా చేయలేదని అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే రుణమాఫీ ఎప్పుడు చేస్తారని మమ్మల్ని అడుగుతున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ సర్కార్ తీసుకొచ్చిన రైతు బంధు స్కీమ్ పేరును రైతు భరోసాగా మార్చామని తెలిపారు. ప్రజలు కట్టిన పన్నులతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, కట్టిన ప్రతి పైసా రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడాలని చెప్పారు. ప్రజల అభిప్రాయాలు తీసుకుని రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాల గైడ్ లైన్స్ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయం ప్రకారమే ఎవరికి పథకాలు ఇవ్వాలి. ప్రభుత్వ ఖజానా దేనికి ఖర్చు పెట్టాలనేది నిర్ణయిస్తామన్నారు. అన్ని వర్గాలతో మాట్లాడి వచ్చిన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. కాగా, రైతు భరోసా స్కీమ్ గైడ్ లైన్స్ రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ భట్టి నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ రైతు భరోసా పథకానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించి ప్రభుత్వాన్ని సిఫారస్ చేయనుంది.

# ఐటీ కారిడార్ పై టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఫోకస్




మొదటి పేజీ తరువాయి

అందించేందుకు ఆర్టీసీ ఓ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఈ సర్వే లింకులు సజ్జనార్ ఎక్స్ (ట్విట్టర్) లో షేర్ చేశారు. ఈ లింక్ ను ఉపయోగించుకుని సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో పాటు ఐటీ కారిడార్ కు రాకపోకలు సాగించే ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను ఆర్టీసీకి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణ సమాచారంతో పాటు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సర్వేలో వచ్చిన సమాచారాన్ని బట్టి ఐటీ కారిడార్ లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## చదువు కంటే పెళ్లిళ్లకే ప్రిఫరెన్స్

మన దేశంలో చాలా మంది చదువుకన్నా పెళ్లిళ్లకే రెండింతలు ఎక్కువ ఖర్చు చేస్తున్నారట. వివాహం జీవితంలో ముఖ్యమైన ఘట్టమే. కానీ, కొంతకాలంగా దీనికే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. పెళ్లి చూపుల నుంచి మొదలు కుని పెళ్లి తర్వాత జరిగే వివిధ కార్యక్రమాల వరకు ఎక్కడా తగ్గకుండా ఖర్చు పెడుతున్నారు. మేరకు ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జెఫరీస్ తమ సర్వేలో గుర్తించింది. భారత వివాహ పరిశ్రమ పరిమాణం రూ.10 లక్షల కోట్లకుపైనే ఉంటుందని అంచనా వేసింది. ఆహారం, నిత్యావసరాల తర్వాత పెళ్లి ఖర్చే ఎక్కువగా చేస్తున్నట్లు జెఫరీస్ వెల్లడించింది. భారత మార్కెట్‌లో ఏటా 80 లక్షల నుంచి కోటి వరకు వివాహాలు జరుగుతాయని సర్వే సంస్థ అంచనా వేసింది. చైనాలో 70 లక్షల నుంచి 80 లక్షల పెళ్లిళ్లు, అమెరికాలో 20 లక్షల నుంచి 25 లక్షల వరకు పెళ్లిళ్లు జరుగుతాయని జెఫరీస్ సంస్థ వివరించింది. అమెరికాతో పోలిస్తే భారత వివాహ పరిశ్రమ రెండింతలు ఎక్కువగా ఉంటుందని అంచనా వేసింది. వివాహాలను ప్రత్యేక రీటైల్ కేటరిరీలుగా వర్గీకరిస్తే.. ఆహారం, నిత్యావసరాల తర్వాత రెండో అతిపెద్ద విభాగంగా ఇదే ఉంటుందని వెల్లడించింది. మన దేశంలో వివాహాలను ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తారు. సంస్కృతి, సంప్రదాయాల పేరిట వివిధ కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహిస్తారు. ఇటీవల ప్రీ వెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్‌తోపాటు అలంకరణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకు పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నారు. దుస్తులు, ఆభరణాల వంటి పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తారు. వాహనాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలకూ భారీగా ఖర్చు చేస్తున్నారు. చాలా మంది పెళ్లిని ప్రతిష్టాత్మకంగా భావించి తమ తాహతుకు మించి ఖర్చు చేస్తున్నారని జెఫరీస్ నివేదిక వెల్లడించింది. భారత దేశంలో సగటున ఒక పెళ్లికి రూ.12.50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు సర్వే సంస్థ తెలిపింది. ఆర్థిక స్తోమతను బట్టి ఈ ఖర్చు ఇంకా పెరుగతుందని పేర్కొంది. ఒక్కో పెళ్లికి చదువు కన్నా రెండింతలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో అమెరికాలో విద్యకు చేసే ఖర్చుతో పోలిస్తే.. పెళ్లికి చేసే ఖర్చు అందులో సగమేనని తెలిపింది. ఇక అంతర్జాతీయంగా పోలిస్తే భారతీయ వివాహాలకు ఖరీదైన ప్రదేశాలు వేదికగా, అతిథులకు మర్యాదలు, పసందైన వంటకాలు, ఆడంబరాలు జరుగుతాయని జెఫరీస్ నివేదిక తెలిపింది. దుస్తులు, ఆభరణాలు, ఆతిథ్యం, క్యాటరింగ్, రవాణా వంటి రంగాల కార్యకలాపాలు పంజుకుంటాయని పేర్కొంది. దేశంలో ఏటా కొనుగోలు చేసే ఆభరణాల్లో సంగం పెళ్లిళ్ల కోసమే చేస్తారని తెలిపింది. దుస్తుల అమ్మకాల్లో 10 శాతం వివాహాలకే వివాహాలే అని పేర్కొంది. పెళ్లి కోసం ఆరు నెలల ముందు నుంచే ఏర్పాట్లు చేస్తారని గరిష్టంగా 50 వేల మంది వరకు అతిథులు హాజరవుతుంటారని తెలిపింది. బడ్జెట్ నిర్వహణతో పాటు, అత్యవసర నిధులను సృష్టించడం కూడా ముఖ్యం. వార్షిక ప్రాతిపదికన భారత్‌లో సుమారు 80 లక్షల నుంచి కోటి వరకు పెళ్లిళ్లు జరుగుతున్నాయని చెప్పిన జెఫరీస్.. చైనాలో ఈ సంఖ్య 70 నుంచి 80 లక్షల వరకు ఉందని.. యూఎస్‌ఏలో ఇది 20 నుంచి 25 లక్షల వరకు ఉందని వివరించింది. ఇక్కడే మరో ఆసక్తికర విషయం వెల్లడించింది. అగ్రరాజ్యం అమెరికాలో పెళ్లిళ్ల కోసం 70 బిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేస్తుండగా.. అక్కడితో చూసినా మన దేశంలో దాదాపు రెట్టింపు ఖర్చు చేస్తున్నారని వివరించింది. ఇక జెఫరీస్ రిపోర్ట్ ప్రకారం.. భారత్ కంటే చైనాలో మాత్రం వివాహాల కోసం అధికంగానే ఖర్చు చేస్తున్నారట. చైనాలో ఇది ఏడాదిలో సగటున 170 బిలియన్ డాలర్ల వరకు ఉంది. మన దేశంలో ప్రస్తుతం ఒక అంచనా ప్రకారం.. ఆహారం సహా నిత్యవసరాల కోసం ఏటా రూ. 56.52 లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు. తర్వాత వివాహ పరిశ్రమే రెండో స్థానంలో ఉంది. ఉదాహరణకు.. కష్ట సమయాల్లో మీ వద్ద డబ్బు లేదని అనుకుందాం.. అప్పుడు మీరు దీని కోసం అత్యవసర డబ్బును ఉపయోగించవచ్చు. మీరు అత్యవసర నిధిని మీ బ్యాంక్ ఖాతాలో లేదా మ్యూచువల్ ఫండ్, లిక్విడ్ స్కీమ్‌లో ఉంచుకోవచ్చు.. తద్వారా అత్యవసర సమయాల్లో దీనిని ఉపయోగించుకోవచ్చు..భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే, ఖర్చుల నిర్వహణకు కొన్ని వస్తువులను తగ్గించుకోవచ్చు. ఉదాహరణకు, ఎటువంటి కారణం లేకుండా చేసే ప్రతి నెలా షాపింగ్ ను వాయిదా వేయవచ్చు. అలాగే.. డిన్నర్, పార్టీలు, వీకెండ్ ఎంజాయ్మెంట్ ఇలాంటి కొన్ని విషయాలను దృష్టిలో ఉంచుకోవడం ద్వారా, మీరు మీ బడ్జెట్‌ను సులభంగా నిర్వహించుకోవచ్చు..ఇంటి నుంచి పదే పదే కిరాణా సామాను ఆర్డర్ చేసే బదులు, ఒక లిస్ట్ ప్రిపేర్ చేసుకుని ఒక్కసారే ఆర్డర్ చేసుకోవడం మంచిది. దీనితో మీరు కొన్ని వస్తువులను చౌకగా కొనుగోలు చేయవచ్చు. నెల ప్రారంభం కావడానికి ముందే మీరు జాబితాను సిద్ధం చేసుకుని ఓ ప్రణాళికతో ఖర్చు చేస్తే.. పెరిగిపోతున్న వ్యయాలను నియంత్రించుకోవచ్చు.. బడ్జెట్‌ను నిర్వహించడానికి సులభమైన మార్గం ఏమిటంటే, ఖర్చు ఆదాయంలో 80 శాతం ఉండాలి. కనీసం 20 శాతం పొదుపు చేయాలి లేదా పెట్టుబడి పెట్టాలి. అలాగే, అనవసర ఖర్చులను, అసవరం లేని వస్తువుల కొనుగోలును నివారించండి. తరచూ మాల్ లేదా షాప్‌లను సందర్శిస్తూ.. ఇష్టపడిన వాటిని వెంటనే కొనుగోలు చేయాలని అనుకోకండి.. ఇలా చేయడం ద్వారా అనవసర ఖర్చులు పెరుగుతాయి.

## టేక్మాల్ పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాసం



టేక్మాల్, జులై 03(తీన్మార్ న్యూస్): టేక్మాల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకయ్య లపై అవిశ్వాస తీర్మానం పెడుతు బుధవారం మెజార్టీ డైరెక్టర్లు 8 మంది మెదక్ డిసిఓ కరుణను కలిసి అవిశ్వాసం పై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ టేక్మాల్ సహకార సంఘంలో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఒక్కరు మరణించారు. 12మంది డైరెక్టర్లు కు పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి డైరెక్టర్లకు ఏ విషయం పాలకవర్గానికి తెలియకుండా సొంతంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ పాలకవర్గాన్ని నిర్వీర్యం చేస్తూ నిధులు దుర్వినియోగం చేశాడని ఆరోపణలు చేశారు. ఈ కారణంతోనే ప్రాథమిక సహకార చట్టం 1964 ప్రకారం మెజారిటీ సభ్యులమైన మేము వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం టేక్మాల్ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నామని, అవిశ్వాస తీర్మానికి సంబంధించిన చర్యలు తీసుకోగలరని డీసీఓ కి 8 మంది డైరెక్టర్ల సంతకాలతో కూడిన అవిశ్వాస పత్రాన్ని సమర్పించారు. ఇందులో డైరెక్టర్లు నర్సింహా రెడ్డి, పులి సత్యనారాయణ, పాపయ్య, నరేందర్, శ్రీరాములు, చందర్, లక్ష్మి, మంగమ్మ లు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టులు లిఫ్టు పేరుతో ప్రజాధనం దోపిడీ

**- బిఆర్ఎస్ పార్టీ సాగునీటి లిఫ్ట్ లు కాగితాలకు శంకుస్థాపనకే పరిమితం**
**- రైతులకు 3500 ఎకరాలకు సాగునీరు అందిస్తాం**
**- స్పీడుగా పేరూరు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేస్తాం**
**- పేరూర్ లిఫ్ట్ పనులను పునః ప్రారంభం**
**- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**





మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 03(తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టులు లిఫ్టు పేరుతో ప్రజాధనం దోపిడీ చేసి, జిల్లాలో సాగునీటి లిఫ్ట్ లు శంకుస్థాపనకే పరిమితమైనదని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, కౌకుంట్ల మండలంలో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పేరూరు లిఫ్ట్ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పునః ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పొలాలు ఎత్తయిన ప్రదేశంలో ఉండటంతో సాగునీరు అందక పేరూర్ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కోరారు. కొత్తగా నిర్మిస్తున్న కర్వెన ప్రాజెక్టు నుంచి సైతం పేరూర్ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందే పరిస్థితులు లేకపోవడం, పేరూరు ప్రాంత రైతులపై ప్రత్యేక దృష్టి సారించి, గత ప్రభుత్వంలో కాగితాలకు, శంకుస్థాపనలకు పరిమితమైన పేరూరు లిఫ్ట్ విషయం పై ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రివర్యులతో చర్చించి, గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న పేరూరు లిఫ్ట్ పనులకు పునః ప్రారంభించామని అన్నారు. పేరూరు ఎత్తిపోతల పథకం ద్వారా తిరుమలపూర్, వెంకటగిరి, వెంకంపల్లి, పేరూర్, రేకులంపల్లి తదితర గ్రామాల రైతులకు, 3500 ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. సంవత్సరం వ్యవధిలోనే పేరూరు ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి నీరు అందిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మదనాపురం అధ్యక్షులు నాగన్న, వివిధ మండలాల రైతులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా కుటుంబానికి ధీమా

**- పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వేంకటేశ్వర్లు**






నేరేడుచర్ల, జులై 03(తీన్మార్ న్యూస్): ప్రమాద బీమా తీసుకున్న వారి కుటుంబాలకు ఈ ప్రమాద బీమా ధీమాగా ఉంటుందని సూర్యాపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని మేడారం గ్రామంలో ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా గ్రామానికి చెందిన మామిడి నాగయ్య గత ఆరు నెలల క్రితం టాటా ఏఐజి నుండి పదిలక్షల ప్రమాద బీమా తీసుకొని మార్చి 12న రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందడంతో మృతుని భార్య మామిడి సునీత కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత సేవల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఏ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా లేకున్నా కేంద్ర ప్రభుత్వ కార్యాలయం అయిన పోస్ట్ ఆఫీస్ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని పోస్ట్ ఆఫీస్ ద్వారా అందించే అన్ని రకాల పథకాలను ఇంటింటికి చేరవేయడం కోసం తమ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాద బీమా తీసుకునే వారికి సంవత్సరానికి రూ.520 కట్టి ప్రమాదం జరిగితే 10 లక్షల రూపాయలు అందుతాయని ఈ అమౌంట్ రోజు రూపాయి 50 పైసలు పడుతుందని తెలిపారు. దీంతోపాటు పోస్ట్ ఆఫీస్ లో ఆర్ పి ఎల్ ఐ, పిఎల్ఐ రెగ్యులర్ పాలసీలు కూడా ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు పోస్టల్ సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐపిపిబి హుజూర్నగర్ శాఖ మేనేజర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రమాద బీమాకు సంబంధించిన పాలసీల్లో ఇప్పటికీ 19 మందికి కోటి 90 లక్షల రూపాయల క్లైములు అందించినట్లు తెలిపారు. తెలంగాణ టాటా ఏసీ సేల్స్ మేనేజర్ వీరేందర్ మాట్లాడుతూ పోస్టల్ శాఖ తమ శాఖ ఒప్పందంతో ఇప్పటికీ అనేకమందికి పాలసీలు సేకరించడ జరిగిందని అందుకు పోస్టల్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ గౌని సురేష్, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణ్, మెయిల్ వర్సెల్ జి కోటయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, మాజీ సర్పంచ్ సుంకర బోయిన స్వాతి మధు, స్థానిక బ్రాంచ్ పోస్ట్మాస్టర్ చౌగాని రాంబాబు, అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ కవి శ్రీలేఖ, మాజీ బీపీఎం అప్పారావు, బీపీఎంలు, ఏబీపీలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేయడం అదృష్టంగా భావించాలి

**- ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల పదవి విరమణ కార్యక్రమం**
**- పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**






రామన్నపేట, జులై 03(తీన్మార్ న్యూస్): ప్రజల సేవ చేసేందుకు అవకాశం రావడం అదృష్టంగా భావించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంపీపీ బాలమణి తన పదవీ కాలంలో ప్రజాసేవ చేస్తూ ముందుకు సాగారని అన్నారు. ఎంపీపీగా బాధ్యతలు నిర్వహిస్తూనే గ్రామంలో మంచి పేరుతో ఎంతోమంది పేదలకు ఆర్థిక సహాయం, నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలిచారని కొనియాడారు. అనంతరం ఎంపీపీతో పాటు ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరికి ఆర్టీసీ బస్సు వచ్చేస్తుంది



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 03(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి బస్సు యధావిధిగా రావాలని బస్సు డిపో మేనేజర్ వేణుగోపాల్ కొరగా స్పందించి బస్సు యధావిధిగా నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, వాకిటి సత్యం, కృష్ణ వర్ధన్ రెడ్డి, గొల్ల శ్రీనివాసులు, సాయిబాబా, జూరాల రాములు, రాములు గౌడ్, బ్రహ్మయ్య, కల్వరాల శ్రీనివాసరెడ్డి, ఉప్పరి దేవేందర్, కర్ణాకర్ రెడ్డి, దేవేందర్, మహేందర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైన వెల్లంకి ఉన్నత పాఠశాల విద్యార్థులు



రామన్నపేట, జులై 03(తీన్మార్ న్యూస్): వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు టి సురేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం బాసర త్రిబుల్ ఐటీ ప్రకటించిన జాబితాలో పదవ తరగతిలో 9.8 జిపిఎ సాధించిన తలారి జ్ఞానేశ్వర్ 9.7 జిపిఎ సాధించిన బుడ్డ శ్రీవల్లి కీ చోటు లభించింది. త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థులను కృషి చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. వీరిని గ్రామస్థులు అభినందించారు. విరి ఎంపికతో ఇరు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## రాజాపేట లో క్లీన్ ఇండియా హెల్త్ ఇండియా





రాజాపేట, జులై 03(తీన్మార్ న్యూస్): రాజపేటలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గబలిదాన్ దివస్ పక్షోత్సవములో భాగంగా బుధవారం క్లీన్ ఇండియా హెల్త్ ఇండియా ప్లాస్టిక్‌ను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు యాట పెంటయ్య, మండల అధ్యక్షులు, ఎంపిటిసి దాచేపల్లి రాజు, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, దాచేపల్లి శ్రీను, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, చలమలపల్లి లక్ష్మణ్, బీజేవైఎం అధ్యక్షులు మార్క శివ, సాధనబోయిన శంకర్, దిడ్డి సత్యనారాయణ,శేఖర్ రెడ్డి, శ్రీనివాస్, మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ అధికారిపై ఎమ్మెల్యే ఫైర్

మేడ్చల్: టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్నారంటూ పై ఉప్పల్ ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. ఉప్పల్ జీహెచ్ ఎంసీ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అలసత్వం వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణపై ఎమ్మెల్యే గరం గరంఅయ్యారు. పేదలకు ఒకరకంగా, పెద్దలకు ఒకరకంగా టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారంటూ అక్రమ కట్టడాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వానికి ఎమ్మెల్యే క్లాస్ తీసుకున్నారు. ఉప్పల్ అభివృద్ధికి తోడ్పటుగా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చడానికి అధికారులు ముందు ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు

# విద్యార్థులు ఉన్నారు.. ఉపాధ్యాయులు ఎక్కడ....?

- సక్రమంగా సాగని బోధన
- విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన



పెబ్బేరు, జూలై 03(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, కొత్త సూగురు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 40మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా వారిద్దరూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది బదిలీల ప్రక్రియలో ఈ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీ చూపించలేదు. దీంతో ఉపాధ్యాయులు ఎవరూ ఈ పాఠశాలలో పోస్టు భర్తీ కోసం ప్రయత్నించలేదు. ఫలితంగా ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఉపాధ్యాయులే లేకపోతే తమ పిల్లల చదువులు ఎలా సాగుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయాలని, బోధన సక్రమంగా సాగేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై పెబ్బేరు ఎంఈవో జయరాములు వద్ద ప్రస్తావించగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రస్తుతం బోధనకు ఇబ్బందులు లేకుండా డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించామని తెలిపారు. నేటి నుంచి విధుల్లో ఉంటారని అన్నారు.

# రైతు భరోసా పై ప్రత్యేక సర్వసభ్య సమావేశం

- అభిప్రాయాలు, సూచనల సేకరణ
- సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలి
- గుట్టలు, పుట్టలకి రైతు భరోసా వద్దు
- పంటలకు మద్దతు ధర ఇవ్వాలి





రామన్నపేట, జూలై 03(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని బుధవారం నాడు రామన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాథమిక సహకార సంఘం అసిస్టెంట్ డైరెక్టర్ దేవ్ సింగ్ హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రైతుల నుంచి రైతు భరోసాకు సంబంధించి సూచనలు, అభిప్రాయ సేకరణను లిఖిత పూర్వకంగా చేపట్టారు. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు ఉన్న రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, గ్రామాల్లో వెంచర్లు చేసిన వాటికి, ఎకరాలకు ఎకరాలు కొనుగోలు చేసి (ఖాళీగా) ఉన్న భూములకు రైతు భరోసా సాయం అందివ్వద్దని సూచించారు. రైతు భరోసా డబ్బులు సైతం జులై మొదటి వారంలో వేయాలని కోరారు. మెజార్టీ రైతులు మాత్రం 10 ఎకరాలలోపు వరకు భూమి ఉన్నవారికి మాత్రమే రైతు భరోసా సాయం అందించాలని తెలిపారు. అందులో కూడా సాగు ఎంత చేస్తే అన్ని ఎకరాలకు మాత్రమే అందించాలని సూచించారు. కోట్లు ఖర్చుపెట్టి ఎమ్మెల్యేలు, ఎంపీలుగా చలామణి అవుతున్నవారికి సాయం ఇవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. పారిశ్రామికవేత్తలు, ఫాంహౌజ్లు కట్టుకున్న వారికి, రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు ఇవ్వరాదని తెలిపారు. కైలు రైతులకు రైతూ భరోసా సాయం అందేలా చూడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈవో జంగారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఉపేంద్రమ్మ, డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ మేనేజర్, వివిధ గ్రామాల రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి లంచం తీసుకుంటూ పట్టుబడిన అవినీతి తహసీల్దార్



వనపర్తి ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్): ఓ రైతు నుండి రూ.8000/- రూపాయలు లంచం తీసుకొని వనపర్తి జిల్లా గోపాల్ పేట తహశీల్దార్ శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు బుధవారం పట్టుబడ్డారు. ఇందుకు సంబంధించి మహబూబ్ నగర్ ఏసీబీ డి.ఎస్.పీ కృష్ణ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పలకపాటు గ్రామం జింకల మిట్ట తండాకు చెందిన ముడావత్ పాండు నాయక్ అనేవ్యక్తి తనకున్న వ్యవసాయ పొలంలో కోళ్ల ఫారం షెడ్ నిర్మాణం చేశారు. ఆ స్థలాన్ని నాన్ అగ్రికల్చర్ గా మార్చేందుకు ఈనెల 21వ తేదీన చాలన్ చెల్లించగా ఈనెల 22వ తేదీన పాండు నాయక్, అతని భార్య సౌందర్య కలిసి తహశీల్దారు వద్దకు వెళ్లి నిర్మించిన పౌల్ట్రీ ఫామ్ కు నాలా పర్మిషన్ ఇవ్వాలని అడగగా, తహశీల్దార్ 15వేల రూపాయలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. పాండు నాయక్ తాము అంతా ఇచ్చుకోలేమని తగ్గించాలని కోరగా పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. 23వ తేదీన మరోసారి వచ్చి సార్ అన్ని డబ్బులు కూడా ఇవ్వలేము అనగా చివరగా ఎనిమిది వేల రూపాయలు ఇస్తే నాలా పర్మిషన్ ఇస్తామని చెప్పడంతో పాండు నాయక్ ఇంటికి వెళ్లి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సంబంధించిన వీడియోలను చూసి, మహబూబ్ నగర్ డీఎస్పీ కృష్ణ గౌడ్ కు సమాచారం ఇచ్చి అతనిని స్వయంగా కలిశారు. ఇందులో భాగంగా కృష్ణ గౌడ్ తో పాటు మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాకు చెందిన నలుగురు సీఐలు, పదిమంది ఇతర సిబ్బందితో కలిసి రైతు పాండు నాయక్ కు ఎనిమిది వేల రూపాయలను ఇచ్చే విధంగా పథకం రూపొందించి అమలు చేశారు. డబ్బులు ఇచ్చి బయటకు వచ్చిన రైతు విషయాన్ని అధికారులకు తెలపడంతో వారు లోపలికి వెళ్లి తహశీల్దార్ ను అదుపులోకి తీసుకొని, 8000 రూపాయలు స్వాధీనపరచుకొని కేసునమోదు చేశారు.

# ఎన్నో ఒడిదుడుకులతో నవసమాజ నిర్మాతగా శ్రీనివాసులు

- ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి
- ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది
- తిరువాయిపేట శ్రీనివాసులు సేవలు మరువలేనివి
- ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది
- ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవం
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిలేట్టి



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 03(తీన్మార్ న్యూస్): ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలకు ఓర్చుకొని చదివి, తిరువాయిపేట శ్రీనివాసులు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, ఉపాధ్యాయునిగా ఎదిగిన నవసమాజ నవసమాజ నిర్మాత తిరువాయిపేట శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు మద్దిలేట్టి అన్నారు. వనపర్తి జిల్లా, మదనాపురం మండలం కేంద్రంలో ఘనంగా ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన మహోత్సవం కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు తిరువాయిపేట శ్రీనివాసులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని వారి శేష జీవితం నిండు నూరేళ్ల ఆయుష్షు ఆరోగ్యాలతో కొనసాగాలని ఉపాధ్యాయ బృందం కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నత మైనదని, పవిత్రమైనదని ఎందరినో విద్యార్థిని, విద్యార్థులను తీర్చి దిద్దిన ఘనత తిరువాయిపేట శ్రీనివాసులు దక్కిందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలు మరువ లేనివని, ఉపాధ్యాయ వృత్తిలో మరియు తమ కుటుంబం బంగారు భవిష్యత్తు కోసం ముందుండి బాటలు వేసిన మహోన్నతమైనదని వ్యక్తి అని కుటుంబ సభ్యులు గుర్తు చేశారు. ఎందరో పేద విద్యార్థులకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అని,సమాజ ముందుండే శ్రీనివాసులు జీవితం ధన్యమన్నారు. ఉపాధ్యాయులు తమ మేధాశక్తిని విద్యార్థులకు బోధించి విద్యార్థులను క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ఉపాధ్యాయ దోహదపడతారని తెలియజేశారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా ఉద్యోగంలో చేరిన రోజే రిటైర్మెంట్ తేదీ కూడా ఖరారు. అవుతుందని దానికి చింతించవలసిన అవసరం లేదని హితోపదేశం చేశారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించిన ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థికి విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేసి పదవీ విరమణ పొందుతున్న తిరువాయిపేట శ్రీనివాసులను ఘనంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులు సన్మాన కార్యక్రమంలో పాటలు నృత్యాలు సంగీతాలు సభ వేదికపై పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులు హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి

- ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి వికలాంగుల పింఛన్లు 6000 లకు పెంచాలి.
- ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు



వనపర్తి ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్): మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వికలాంగుల సమావేశం లో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త మాట్లాడుతూ వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం, 6000/- వేల ఫించన్ సాధన కోసం, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు. నూతన కమిటీల నిర్మాణాలు, గ్రామ స్థాయిలో వికలాంగుల ఉద్యమాన్ని బలోపేతం చేయడం, వారి హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణ పై చర్చించారు. జిల్లా వికలాంగుల విభాగాన్ని సమన్వయం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలను నిర్మించడం కోసం సమన్వయ కమిటీని నియమించి జూలై 05న వికలాంగులకు 6000 వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులకు 4000 పింఛను సాధనకై జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ ముందు మహాధర్నా కార్యక్రమం ఉంటుందని జయప్రదం చేయాలని పిలుపుచ్చారు. జిల్లాలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జులై 7న ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ "కవాతు"గ్రామ గ్రామాన దండోరా జెండా ఆవిష్కరణలు విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ను భాగస్వామ్యం కావాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ శెట్టి, వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం కృష్ణయ్య, వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా నాయకులు, గంధం లక్ష్మయ్య, కుశ కుమార్ శెట్టి, నాగరాజు, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ కేవలం పదవికి మాత్రమే, ప్రజాసేవకు కాదు

- వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ తుమ్మల రఘుప్రసాద్

వనపర్తి ప్రతినిధి, జూలై 03(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల ఎంపీపీగా, మండల ప్రజలకు ఐదు సం,లు మీ సేవకుడిగా పని చేసేందుకు అవకాశం కల్పించిన పెద్దమందడి మండల ప్రజానీకానికి ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని వీడ్కోలు సమావేశంలో ఎంపీపీ తమ్మల రఘుప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో టి.రఘుప్రసాద్ మాట్లాడుతూ పదవి విరమణ చేయనున్న మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) టి.రఘుప్రసాద్ భావోద్వేగానికి గురయ్యారు. ఒక మారుమూల గ్రామంలో, ఆర్ఎంపీ డాక్టర్ గా ప్రజలకు చిన్నపాటి వైద్యం చేస్తున్న నన్ను, ఈరోజు మీ అందరి ముందర, ఈ వీడ్కోలు సమావేశంలో మాట్లాడేందుకు అర్హత కల్పించిన, అంచలంచెలుగా కష్టపడుతూ స్వయం కృషితో, ప్రజల మీద నమ్మకంతో, ప్రజలే నా కుటుంబమని, ఎవ్వరికి ఏ అవసరం వచ్చిన, కుటుంబంలో పెద్దన్నయ్యగానేను ఉన్నానంటూ, ఈరోజు నేను ఈ స్థితిలో ఉన్నానంటే, కారణం, వనపర్తి జిల్లా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నగారు. నా జీవితం చివరి శ్వాస వరకు అన్న టి.మేగారెడ్డి ఆధ్వర్యంలో ఒక సైనికుడిగా పని చేస్తానని ఈ సభ సాక్షిగా తెలియజేస్తున్నాను. ఈరోజు పెద్ద మందడి మండల కేంద్రంలో ఏ గ్రామానికి వెళ్ళిన, ఎంపీపీ టి.రఘుప్రసాద్ అని గుర్తుపట్టేలా, ప్రతి ఒక్కరు గుర్తుంచుకునేలా ఎమ్మెల్యే టి.మేగారెడ్డి ఆశీర్వాదంతో, మీ అందరి చల్లని దీవెనలతో ఎంపీపీ గా అవకాశం కల్పించారు. మండల పరిధిలో రోడ్ల విషయం, వృద్ధాప్య పెన్షన్, డ్రైనేజీలకు సంబంధించిన మండల అభివృద్ధిలో, సర్వసభ్య సమావేశంలో మీ అందరి సహకారంతో ఈరోజు వరకు ముందుకు నడిపించినందుకు, నేను చేసిన అభివృద్ధి కాదు, ఇదంతా ఎమ్మెల్యే మేగారెడ్డి ఆశీస్సులతో, పెద్దమందడి మండల ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రేపటి నుండి పదవి విరమణ పొందిన, ఎల్లప్పుడూ ప్రజా సేవ చేస్తానని, ప్రజలకు నా వంతుగా ఏ సహాయం, సహకారం కావాలన్నా అందుబాటులో ఉంటానని టి.రఘుప్రసాద్ తెలిపారు. నేను ఎంపీపీగా విధులు నిర్వహిస్తున్న సమయం సందర్భంలో, నాకు సహకరించిన మండల అధికారులు, పోలీస్ వారికి, ప్రజలకు, నా రాజకీయ గురువు అయిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ఎమ్మెల్యే మేగారెడ్డి ఆధ్వర్యంలో, పనిచేయడానికి 24 గంటలు ఒక సైనికుడిలా ఉంటానని అన్నారు. ప్రతి పనిలో నాకు స్ఫూర్తినిచ్చిన శ్రేయోభిలాషులకు, శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని టి.రఘుప్రసాద్ భావోద్వేగానికి గురయ్యారు. పదవి విరమణ కేవలం పదవికి మాత్రమేనని, ప్రజాసేవకు కాదని టి.రఘుప్రసాద్ అన్నారు. ఇన్ని రోజులు నన్ను ఆదరించిన ప్రజానీకానికి చేతులు జోడించి పేరుపేరునా నమస్కరిస్తున్నానని తమ్మల రఘుప్రసాద్ అన్నారు. జెడ్పిటిసి కె. రఘుపతి రెడ్డి అన్నగారు అందించిన సహాయ సహకారాలు మరువలేను అని, మండల అధికారులు సహాయ సహకారాలు అందించారని, అధికారులు కుటుంబ సభ్యులుగా ఉండి వారు అందించిన సేవలు మరువలేనివని టి.రఘుప్రసాద్ ఆన్నారు. ఐదు సంవత్సరాల పాటు ఇలాంటి లోదు పాటలు లేకుండా తాను విధులు, నిర్వహించడానికి, అధికారులు, ప్రజా ప్రతినిధులు మంచి సహాయ సహకారాలు అందించారని, కుటుంబ సభ్యుల్లో ఒకడిగా తన మీద ప్రేమ చూపించారని, వారి సేవలను కొనియాడారు. నిజంగా పదవులు తాత్కాలికమని, పదవీ కాలములో చేసిన మంచి పనులు, ప్రజా సేవే శాశ్వతమని ఐదు సంవత్సరాల పదవి కాలంలో మండల పరిధిలో నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా, శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అని పెద్దమందడి ఎంపీపీ తమ్మల.రఘు ప్రసాద్ అన్నారు. ముఖ్యంగా మోజెర్ల, అమ్మపల్లె, మద్దిగట్ల గ్రామ ప్రజలకు వారి యొక్క సహాయ సహకారం మరువలేనిదని, వీరికి రుణపడి ఉంటానని ఎంపీపీ టి.రఘు ప్రసాద్ అన్నారు.

# మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం





అబ్దుల్లాపూర్ మెట్, జూలై 03 (తీన్మార్ న్యూస్): అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ పాలకవర్గానికి బుధవారం రోజు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ ల పదవీకాలం 04-07-2024 తో ముగియనున్న సందర్భం గా మండల ఎంపీడీవో శ్రీవాణి, మండల పరిషత్ పాలక వర్గం,అధికారుల ఆధ్వర్యంలో బుధవారం రోజు శాలువాతో, మెమెంటో తో సన్మానించారు. గత 5 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధికి పాటు పడి మండల అభివృద్ధికి సహకరించినందులకు ధన్యవాదాలు తెలిపారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల ఎంపిపి బుర్ర రేఖమహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పదవి కాలం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిషత్ పాలకవర్గ సభ్యులుకి, వైస్ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు కేశెట్టి వెంకటేష్, భిమగౌని భాస్కర్ గౌడ్, మేడిపల్లి బాలమ్మ, సాయి కుమార్ గౌడ్, గ్యారా బాల లింగస్వామి, అనిత మహేందర్ గౌడ్, లావణ్య యాదగిరి, కో-అప్షన్ మహమ్మద్ గౌస్ పాషా సభ్యులుకి పాత ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, ప్రస్తుత ఎంపిడిఓ శ్రీవాణి, ఎంపిఓ వినోద రెడ్డి, శాలువలు, మెమెంటో పులమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్ మండలం ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలు, మండలాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు,దేశాలు అభివృద్ధి వైపు పయనిస్తాయని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఆయా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించిన ఆయా గ్రామ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మండల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లామని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత భరించేది ఎలా....?

- సెంట్రల్ సిలబస్ పేరుతో దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్
- యూనిఫామ్ పుస్తకాల పేరుతో దోపిడీ
- ప్రైవేట్ స్కూళ్లలో కనపడని నియమ నిబంధనలు
- ప్రైవేట్ పాఠశాలల తీరు నియంత్రించేవాళ్లు ఎవరు..? ఎక్కడ....?
- ఇష్టారాజ్యాంగ వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు
- అడ్డగోలుగా వసూళ్ల వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి






ఆత్మకూర్, జులై 03(తీన్మార్ న్యూస్): ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాట పడుతున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే?. నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా? పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ?. వీరి దూకుడుకు కల్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ? పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు? పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి. ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు?. విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగాత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి. అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి. ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామ మాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతి పెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం?! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ? వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ? ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్య లను ఫేస్ చేస్తున్నారు చాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తు న్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు. ప్రైవేట్, కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం? డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు? డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి. ఓవైపు డొనేషన్లు, మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే? అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ.30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ.30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి. చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే? ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని టెక్నో, సిబిఎస్సి ఐఐటీ, ఇంటర్ నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు. ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరేంట్స్, ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎంపీపీ, ఎంపీటీసీలను సన్మానించిన జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



**- ఎంపీటీసీ సేవలను కొనియాడిన జడ్పీ చైర్మన్**

ఆత్మకూర్, జులై 03(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాదరణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేష్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు చేసిన సేవలను ఆయన కొనియాడారు. మండల ఎంపీపీ వైస్ ఎంపీపీ ఆయా గ్రామాల ఎంపిటిసిలు కాలంలో అందించిన సేవలు పదవి కాలం ముగిసిన నేపథ్యంలో వారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ కాలం తర్వాత టీచర్ల బదిలీలు

**ప్రభుత్వ పాఠశాలల్లో అరుదైన దృశ్యాలు**

మెదక్: ఉమ్మడి మెదక్ జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీతో విద్యార్థులు కన్నీటి పర్యంతమైయారు. సిద్దిపేటలోని కాల్లకుంట కాలనీ యూసిఎస్ టీచర్ జయశ్రీ బదిలీపై వెళ్లారు. తమను వదిలి వెళ్లొదంటూ టీచర్ పట్టుకొని విద్యార్థులు వేడుకున్నారు. అలాగే, చేర్యాల (మం)ఆకునూరు పాఠశాలలో ఏడుగురు టీచర్లు బదిలీపై వెళ్లారు. టీచర్లను చుట్టుముట్టి వెళ్ళొదంటూ విద్యార్థులు ఏడ్చారు. విద్యార్థులను సముదాయించేందుకు వచ్చి టీచర్ల భావోద్వేగానికి లోనైయారు. మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మాయిపల్లిలోనూ సేమ్ సీన్ వుంది

## ప్రజా ప్రతినిధుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం

**- రాజపేట చరిత్రలో అవిశ్వాసం లేని ఎంపీపీగా గోపగాని బాలమణి యాదగిరిగౌడ్**

రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్): రాజపేట మండలంలోని ఎంపీపీ, జెడ్పిటిసి, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీఓ దినకర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్, వైస్ ఎంపీపీ కాయితీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు పారుపల్లి సుమలత, బొద్దుల మౌనిక, దాచేపల్లి రాజు, లేగల శ్రీలత,





బుడిగ రేణుక, రాపోలు కవిత, ఎడ్ల నరేష్ రెడ్డి,మేక రాజిరెడ్డి, ఎర్ర స్వరూప, ముబారక్ లను ప్రత్యేక జ్ఞాపికలు, శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని పార్టీల పెద్దలు, అన్ని గ్రామాల ప్రజలు, ఉద్యోగులు పాల్గొని సేవలను అభినందిస్తూ సత్కరించారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో సగం కాలం కరోనా వల్ల సేవలందించలేకపోయినట్లు ప్రజా ప్రతినిధులు తెలిపారు, రాజపేట చరిత్రలో పదిమంది ఎంపీపీలు బాధ్యతలు చేపట్టగా ప్రస్తుత ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ మాత్రమే అవిశ్వాసం ఎదుర్కోలేదని, దీంతో మూడు పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎంపీపీ పై ఎంతో గౌరవం నమ్మకాన్ని కలిగి ఉన్నారని పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎంపీపీని అభినందించారు. ఎంపీడీవో నాగవేణి, (టీజేయు ) తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి యూసఫ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, గౌరవ అధ్యక్షులు పెంట రమేష్ లు కూడా ప్రజాప్రతినిధులను సత్కరించారు.

## నేరుగా విత్తే వరి లో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల పై అవగాహన,శిక్షణ

రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి వ్యవసాయ శాఖ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం భారతీయ వరి పరిశోధన సంస్థ రాజేంద్ర నగర్ హైదరాబాదు సహకారంతో రాజపేట మండలం కుర్రారం లో నేరుగా విత్తే వరిపద్ధతి లో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల పై అవగాహన, శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కీటక విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ పద్మావతి, తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ లతా లక్ష్మి, సస్య శాస్ర విభాగం శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి లు పాల్గొని ట్రోకో డెర్మ తో విత్తన శుద్ధి, కలుపు యాజమాన్యం, పురుగులు, తెగుళ్ళ యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన వరిలో సమగ్ర సస్యరక్షణ అనే మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఏ విధంగా వాడాలో రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు ఆవశ్యకత గురించి తెలిపారు. మండల వ్యవసాయధికారి మాధవి మాట్లాడుతూ రైతులు



సమయానుకూలంగా గా చేపట్టాల్సిన చర్యలు, వ్యవసాయ శాఖ చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అంజయ్య, 40 మంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పార్టీని వదిలి పెడుతున్న వారు నామినేటెడ్ పదవులకు రాజీనామా చేయాలి

**- బిఆర్ఎస్ డిమాండ్**

రాజాపేట, జూలై 03(తీన్మార్ న్యూస్):బీబిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టాల పైన నామినేటెడ్ పోస్టులు అనుభవించి, పార్టీలో అన్ని అవకాశాలు పొంది ఇప్పుడు బిఆర్ఎస్ ఓటమి చెందగానే పార్టీ వీడి వెళుతున్న నాయకులకు రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. బుధవారం రాజపేటలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్టీకి రాజీనామా ప్రకటించిన నాయకులు తమకు ఉన్న ప్రోటోకాల్ పదవులను కూడా స్వచ్ఛందగా రాజీనామా చేస్తే రాజీనామాకు ఆమోదం ఉంటుందన్నారు. పదవులు వెంబడి పెట్టుకొని పోవడం సరైనది కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి , జిల్లా నాయకులు బిల్ల



శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు సట్టు తిరుమలేష, మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్,మండల కార్యదర్శి రేగు సిద్ధులు, మోత్కుపల్లి బాలకృష్ణ, వరిమడ్ల బాలకృష్ణ, పిట్టల వెంకటేష్, తండ వెంకటేష్, ఠాగూర్ ప్రమోద్ సింగ్,భోగ హరినాథ్, మోత్కుపల్లి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్ర, అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

**- ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జూలై 03(తీన్మార్ న్యూస్): అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఉదయం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమంలో భాగంగా, మంగళపల్లి పటేల్ గూడలో మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్ర,అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వార్డులలో వివిధ శాఖల అధికారులతో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింప చేస్తామని అన్నారు. మంగళపల్లి పటేల్ గూడా లోని ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన మురికిని, చెత్తా చెదారాన్ని జెసిబి ద్వారా తొలగించారు. ఇరిగేషన్ అధికారులను స్పాట్ వద్దకు పిలిచి తాసిల్దార్ తో ఫోన్లో మాట్లాడి సర్వే చేసి వాగు అద్దురాలను గుర్తించి రానున్న రోజులలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేద్దామని సూచించారు. మరి ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని అన్నారు.ప్రజల సౌకర్యార్థం వీధి దీపాలు, త్రాగునీరు, తక్షణమే ఏర్పాటు చేస్తామని తెలిపారు.




వర్షాకాలం ప్రారంభమైంది కాబట్టి డ్రైనేజీ చెత్తాచెదారం ఉన్నచోట వాటిని వెంటనే తొలగిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, కమిషనర్ బాలకృష్ణ, మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్య, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మర్రి రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు, కాలనీవాసులు, యువకులు తదితరులు, పాల్గొన్నారు.

## పండుగ సమయంలో సమస్యలు లేకుండా చూడండి

**-అధికారులకు ఎమ్మెల్యే దానం సూచన**

పండుగల సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో దానం అధికారులు, దేవాలయాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భక్తీ శ్రద్ధలతో నిర్వహించుకునే బోనాల పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని అన్నారు. ఈ నేపధ్యంలో దేవాలయాల వద్ద అద్భుత ఏర్పాట్లు చేయాలని అన్నారు. విద్యూత్, రోడ్లు, మంచినీటి సమస్య తలెత్తకూండా చూడాలని కోరారు. దేవాలయాలన నిర్వాహకులు అవసరమైన ఏర్పొట్లు అధికారులను అడిగి పూర్తి చేయించుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పధవి ఇవ్వాలి

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్**

ఇబ్రహీంపట్నం, జూలై 03(తీన్మార్ న్యూస్): మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి అవకాశం కల్పించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాని కోరారు. ఈ సందర్బంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతు గతములో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రములో అతి పెద్ద నియోజకవర్గము అయిన మలక్ పేట్ నియోజకవర్గ ప్రజలకు రెండు సార్లు ఎమ్మెల్యే గ గెలిచి సేవలందించారు. అపారమైన అనుభవము కలిగిన వ్యక్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గము లో గత 2, 3 పర్యాయాలు ఎన్నికలలో కొన్ని కారణాల వలన ఓటమి చెందినప్పటికీ, ఎన్నడూ అధైర్యపడకుండా ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేను ఉన్న అని ప్రజలకు అండ దండగా ఉంటూ మా కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ అంటే రంగన్న అనే విధానంగా ప్రజల హృదయాలను చిరగొనిన వ్యక్తి అన్నారు. రాష్ట్రంలో మీకు ఎలాంటి ప్రజాధారణ ఉన్నదో మా నాయకులూ రంగన్న కు నియోజకవర్గములో రంగారెడ్డి జిల్లాలో అంతటి ప్రజాధారణ కలిగిన నాయకులూ అయన అందుకనే గత సార్వత్రిక ఎన్నికలలో మా నియోజకవర్గ ప్రజలు అఖండ భారీ విజయాన్ని రంగన్నకి ఇచ్చారన్నారు. మా నియోజకవర్గము రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడు అయినా మా రంగన్న కు కేబినెట్ లో చోటు కల్పించాలని మా నియోజకవర్గ ప్రజలందరి తరుపున పార్టీ పెద్దలకు అధిష్టానానికి మనవి చేసారు.



# ఎంపిటీసి జడ్పిటిసి ల సమరం పై స్పష్టత కరువు.

## పరిషత్ లో ప్రత్యేక పాలన తప్పదా?

## జులై 4 లో మూగియూన జెడ్పిటిసి,ఎంపీటీసీ ల పదవి కాలం .

గోదావరిఖని: సర్పంచుల పదవి కాలం ఇప్పటికే ముగించింది. వారి పాలన కాలాన్ని పొడిగించకుండా రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించింది.జులై 4న మండల పరిషత్. జెడ్పి చైర్మన్. పదవీకాలం ముగియనుంది. మరి వారిని కొనసాగిస్తారా? లేక ప్రత్యేక అధికారుల కే బాధ్యతలు అప్పగిస్తారా అనే పై అంతట చర్చ సాగుతుండగా ---తమ పాలన కాలాన్ని పొడిగించాలని ఎంపీటీసీ. జెడ్పిటిసి సభ్యుల నుంచి డిమాండ్ వినిపిస్తుంది.

గ్రామపంచాయతీల మాదిరిగా జిల్లా. మండల. పరిషత్తులు కూడా త్వరలోనే ప్రత్యేక అధికారుల చేతుల్లోకి వెళ్ళనున్నాయి. జులై 4 5 తేదీల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సభ్యుల పదవీకాలం పూర్తికానుంది. ఈలోగా ఎన్నికలు నిర్వహించడం అసాధ్యం. ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం ప్రకటించలేదు.

ఇప్పటికిప్పుడు ఎన్నికల నిర్వహణకు సమయం పట్టే అవకాశముంది. దీంతో గ్రామపంచాయతీల మాదిరిగానే మండల. జిల్లా పరిషత్ లో, మండల.పరిషత్. లోను ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వం నుంచి ఇంకా దీనిపై ఎలాంటి ప్రకటన రాసినప్పటికీ. ప్రత్యేకం అనేవార్యం కానుందని ఆదేశంలో ఆదేశంతో అధికారులు అదే దశగా కసరత్తు చేస్తున్నారు.

రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి . పాలకవర్గాల గడువు జులై 4 తో ముగియనుంది. 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్ల ముగింపు ముందే రెండు నెలల ముందే అంటే మే 15 ఎన్నికల ప్రక్రియ పూర్తి చేశారు. కానీ--ఈసారి గడువు సమీపిస్తున్న--ఇప్పటివరకు కసరత్తు ప్రారంభం కాలేదు.

**ఆలస్యం కానున్న ఎన్నికలు---**

జెడ్పిటిసి. ఎంపీటీసీ సభ్యుల ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వేషన్లు. ఓటర్ల. ముసాయదా జాబితా. పోలింగ్ బూతుల ఎంపిక. అధికారులకు శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. కానీ---ఇప్పటివరకు ప్రక్రియ ప్రారంభ కాలేదు. ఒకవేళ ఎన్నికల నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినా--పనులన్నీ చక్కా పెట్టాలంటే కనీసం మూడు నెలలు పట్టి అవకాశం ఉన్నట్లు పంచాయతీరాజ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**రిజర్వేషను ఎలాగో...**

ఇప్పటికప్పుడు ప్రభుత్వం జడ్పిటిసి ఎంపిటిసి నిర్వహించాలని ఆదేశించిన క్షేత్రస్థాయిలో వీలుపడకపోవచు.2019 ఎన్నికలలో పెద్దపెల్లి జిల్లాలో. ఎంపీటీసీను137.ఉన్నారు. వీరి పదవి కాలం జులై 5వ తేదీన పూర్తి కానున్నది.

**అధికారుల కసరత్తు..**

ప్రత్యేక అధికారుల పాలన అనేవార్యం కానుండడంతో. ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు రానప్పటికీ. జిల్లా యంత్రాంగం ఆదర్శగా ముందుగానే కసరత్తు ప్రారంభించింది. జిల్లా పరిషత్తులకు ఆయే జిల్లా కలెక్టర్లు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇంకా మండల పరిషత్ కు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు ఏదో ఒక శాఖ జిల్లా స్థాయి అధికారి మండల ప్రత్యేక అధికారిగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలను. పర్యవేక్షిస్తున్నారు. దీంతో వారిని మండల పరిషత్తులకు ప్రత్యేక అధికారికంగా నియమిస్తారా? లేక మరో జిల్లా స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగిస్తారా? అనేది త్వరలోనే తేలనుంది.

**పట్టు కోసం హస్తం పార్టీ...**

పెద్దపెల్లి జిల్లాలో జెడ్పిటిసిలు 13.మండల ఎంపీటీసీలు 137 ఉన్నారు. వీరి పదవి కాలం మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది.తమ పదవులను కొనసాగిస్తారా అనే అంశం కొందరిలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో ఏ మేరకు నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. మరి స్థానిక సంస్థల ఎన్నికల వరస క్రమంలో రానున్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పథకాలు అమలు సర్కార్ అభిరుచి అడుగులు వేస్తుంది. కానీ కాంగ్రెస్ నేతలు. ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రత్యేక అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కోరుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ.**

ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఎన్నికలకు సిద్ధమైనప్పటికీ ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే అవకాశం ఉండదు. రిజర్వేషన్లు ముసాయధా. ఓటర్ల జాబితా తయారీ. పోలింగ్ కేంద్రాల గుర్తింపు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ నిర్వహించాల్సి ఉంటుంది. వీటికి రెండు నెలలు పట్టే అవకాశం ఉంది. కనీసం ఇప్పట్లో ఎన్నికలు లేనట్లుగానే కనిపిస్తుంది. ఎన్నికల మాట లటుంచితే పాటికీ. తహతహలాడుతున్న. అభ్యర్థులను రిజర్వేషన్లు అంశం ఆందోళనకు గురిచేస్తుంది.

పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం. సర్పంచులు. ఎంపీటీసీలు. జెడ్పిటిసిలకు. పదేళ్లపాటు ఒకే రిజర్వేషన్ కొనసాగేలా చట్టం చేసింది. దాని ప్రకారంగా 2 0 1 9 లో ఎన్నికలు నిర్వహించింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి సర్కారు ప్రకటించిన రిజర్వేషన్లను ప్రకారంగానే ఎన్నికలు నిర్వహిస్తుందా? లేక చట్టసవన్నతో కొత్త రిజర్వేషన్లను ప్రకటిస్తుందా? అనే దానిపై అభ్యర్థులో తీవ ఉత్కంఠ నెలకొంది. బీసీ కులం గణానకు ప్రభుత్వం. ముగ్గు చూపు తుండటం.బీసీ రిజర్వేషన్ల సవరణ అనివార్యమని భావన కూడా రాజకీయ పార్టీలో వ్యక్తం మవుతొతుంది. అయితే దీనిపై ప్రభుత్వం ఏదైనా ప్రకటన చేస్తే తప్ప దీనిపై స్పష్టిత వచ్చే అవకాశం కనిపించడం లేదు.

# నిరుద్యోగ అభ్యర్థుల నిరసన

హైదరాబాద్: హైదరాబాద్ అశోక్ నగర్ లోని నగర్ కేంద్ర గ్రంథాలయం వద్ద నిరుద్యోగ అభ్యర్థులు నిరసన ప్రదర్శనకు దిగారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఎలక్షన్ ముందు బి.ఆర్.ఎస్ పార్టీ వైఖరికి మా విద్యార్థులము అందరమూ కలిసి వారిని అర్ధ పాతాళానికి తొక్కి కాంగ్రెస్ పార్టీ వస్తె మాకు న్యాయం చేస్తారని కష్టపడి మిమ్మల్ని గేలిపించుకున్నం ..ఇప్పుడు మీరు కూడా విద్యార్థులకు అన్యాయం చేస్ దిశ లో వెళ్తున్నారు ... మా విద్యార్థులే లేకపోతే కాంగ్రెస్ పార్టీ గెలిచేదే కాదని అన్నారు. మోతి లాల్ నాయక్ దీక్ష చేస్తుంటే ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గానీ ఎంపీ గానీ స్పందించలేదు.. దీక్ష చేస్తున్న సమయంలో నిన్న అర్థ రాత్రి బల్మూరి వెంకట్ వచ్చి రౌడీలతో విద్యార్థులను కొట్టారు. ఇది ఎంత వరకు కరెక్ట్ .. మా విద్యార్థుల వల్లే ప్రభుత్వం నీకు ఎమ్మెల్సీ పదవినీ కట్టబెట్టింది. అది గుర్తుపెట్టుకో ఖబడ్దార్. మెగా డీఎస్సీ గ్రూప్ 2000 గ్రూప్ 3000 పోస్టులు పెంచే వరకు తమ పోరాటం కొనసాగిస్తాం. ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నమే తప్ప గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అన్నారు. తెలంగాణ కోసం తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధమయ్యామని తమకు న్యాయం చేయమని కోరుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వము మెగా డీఎస్సీ గ్రూప్ 2 గ్రూప్ 3 పోస్టులు పెంచు విడుదల చేయాలని కోరుతూ గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టు పెంచే వరకు పోరాడుతాం. ఒక్క వేల మీరు మాకు న్యాయం చెయ్యలేక పోతే రాష్ట్రంలో ప్రతి ఒక్క లైబ్రరీ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.

# రోడ్డు మధ్య లో ఉన్న డివైడర్ పై దూసుకెళ్లిన లారీ

తాండూరు: వికారాబాద్ జిల్లా తాండూరు లో రోడ్డు ప్రమాదం జరిగింది. సిమెంటు రోడ్డు తో చిట్టి నాడు ఫ్యాక్టరీ నుంచి షాద్నగర్ కు వెళ్తున్న లారీ రోడ్డు మధ్య లో ఉన్న డివైడర్ పై దూసుకెళ్లింది. నిద్ర మత్తులో డ్రైవర్ వెంకటేష్ ఉన్నట్లుగా పోలీసులు తేల్చారు. ఉదయం నాలుగు గంటలకు సంఘటన జరిగింది. రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# ఇక అన్ లిమిటెడ్ కు చెక్...

న్యూఢిల్లీ, టెలీ కమ్యూనికేషన్స్ చట్టం-2023 అమలులోకి వచ్చింది. ఈ కొత్త చట్టం, ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టం-1885, ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫ్ యాక్ట్-1933, టెలిగ్రాఫ్ వైర్స్ (అన్‌లాఫుల్ పొసెషన్) యాక్ట్-1950 స్థానంలో అమలు కానుంది. అయితే, టెలికమ్యూనికేషన్ రంగంలో సాంకేతిక పురోగతిని ప్రతిబింబిస్తూ వచ్చిన ఈ చట్టంలో సంచలన మార్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ భద్రత, వినియోగదారుల రక్షణ, టెలికమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ఆధునీకరణపై అధిక ప్రాధాన్యతనిస్తోంది. అయితే, ఈ చట్టంలో ఉన్న అంశాలను పరిశీలిస్తే.. ఎమర్జెన్సీకి ఏమాత్రం తీసిపోదన్నట్లే ఉంది. కొత్త చట్టం ప్రకారం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరి ఫోన్ నుండి అయినా మెసేజ్‌లను అడ్డగించడానికి.. ప్రజల భద్రత, లేదంటే అత్యవసర పరిస్థితుల్లో టెలికాం నెట్‌వర్క్‌లను తాత్కాలికంగా స్వాధీనం చేసుకోవడానికి అనుమతి ఉంది. అలాగే.. టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై హక్కులు పెంచడమే కాకుండా.. సిమ్ యాజమాన్యంపై జరిమానాలు కూడా అమలు చేసే అవకాశాన్ని ఇస్తోంది.జాతీయ భద్రత, ఇతర దేశాలతో స్నేహపూర్వక సంబంధాలు, యుద్ధ పరిస్థితుల మధ్య అవసరమైతే ఏదైనా టెలికమ్యూనికేషన్ సేవలు, నెట్‌వర్క్‌లను నియంత్రించడానికి, నిర్వహించడానికి ఇందులోని కీలకమైన నిబంధనలలో ఒకటి ప్రభుత్వానికి పూర్తి అధికారం ఇస్తోంది. ఇది దేశ భద్రత, స్థిరత్వాన్ని కాపాడటానికి ఉద్దేశించిన ముఖ్యమైన చర్యగా ప్రభుత్వం పేర్కొంటుంది. గతేడాది డిసెంబర్‌లో పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఈ చట్టంలోని సెక్షన్‌లు 1, 2, 10 నుంచి 30 వరకూ.. 42, 44, 46, 47, 50.. 58, 61, 62 నిబంధనలు జూన్ 27 నుండి అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా, చట్టంలోని సెక్షన్ 20 (2) నింబంధన ప్రకారం.. ప్రజల భద్రత దృష్ట్యా, పబ్లిక్ ఎమర్జెన్సీ సమయంలో ఏదైనా మెసేజ్‌ని పంపించకుండా ఆపడానికి ప్రభుత్వానికి అనుమతి ఉంది.ఏది ఏమైనప్పటికీ, శాటిలైట్ స్పెక్ట్రమ్ అడ్మినిస్ట్రేటివ్ కేటాయింపు, టెల్కోల ద్వారా వినియోగదారులకు సంబంధించిన, తప్పనిసరి బయోమెట్రిక్ ధృవీకరణ, సున్నితమైన టెలికాం వివాద పరిష్కార విధానంతో వ్యవహరించే ఈ నిబంధనలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న తర్వాత ఇప్పుడు అమలులోకి వస్తున్నాయి. దీనితో, మెసేజ్‌లను అడ్డగించే ప్రభుత్వ సంస్థల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఇప్పటి నుండి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఇంటెలిజెన్స్ బ్యూరో సహా 10 కేంద్ర ఏజెన్సీలు టెలిఫోన్ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవచ్చని 2019లో ప్రభుత్వం లోక్‌సభకు తెలియజేసింది. అలా చేయడానికి ఇప్పుడు తెచ్చిన కొత్త చట్టం అనుమతిని ఇచ్చింది. ఈ చట్టంతో 'వైర్, రేడియో, ఆప్టికల్ లేదా ఇతర ఎలక్ట్రో-మాగ్నెటిక్ సిస్టమ్‌ల ద్వారా ఏదైనా టెలీకమ్యూనికేషన్‌ను ఆపేయడానికి, వాటిని యాక్సెస్ చేయడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇది, ఏదైనా సంకేతం, సిగ్నల్, రైటింగ్, టెక్స్ట్, ఇమేజ్, సౌండ్, వీడియో, డేటా స్ట్రీమ్, ఇంటెలిజెన్స్ లేదంటే, టెలికమ్యూనికేషన్ ద్వారా పంపిన సమాచారం కూడా అయుండొచ్చని చట్టం చెబుతోంది.విధంగా.. వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రామ్ వంటి ఇంటర్నెట్ ఆధారిత మెసేజింగ్ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా పంపే సందేశాలు.. అలాగే ఎన్‌క్రిప్ట్ చేసినవి కూడా చట్టం పరిధిలో ఉంటాయి. అయితే, ఈ చట్టం పార్లమెంటులో ఆమోదించిన తర్వాత, ఓటీటీ సేవలు మాత్రం ఈ చట్టం పరిధిలోకి రావని అప్పటి టెలికాం మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. ప్రభుత్వం నుండి మరింత స్పష్టత వచ్చే వరకూ మెసేజింగ్ ాయిలు గ్రే ఏరియాగానే ఉంటాయని తెలిపారు. అయితే, విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు, పబ్లిక్ ఆర్డర్ నిర్వహణ, ఏదైనా నేరం వైపు ప్రేరేపించడాన్ని నిరోధించే క్రమంలో కూడా మెసేజ్‌లను అడ్డగించడానికి కూడా చట్టం అనుమతించింది.ఇక.. ఈ చట్టం, ఒక వ్యక్తి దగ్గరున్న సిమ్ కార్డ్‌ల సంఖ్యకు సంబంధించి కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. చట్టం ప్రకారం, ఎవరైనా తమ పేరు మీద రిజిష్టర్ అయిన గరిష్టంగా తొమ్మిది సిమ్ కార్డులు మాత్రమే కలిగి ఉండాలి. అయితే, ఇది దేశంలోని అన్ని రాష్ట్రాలకూ వర్తించదు. జమ్మూ కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల నివాసితులకు కేవలం ఆరు సిమ్ కార్డులకు మాత్రమే పరిమితి ఉంటుంది. ఈ పరిమితులను ఉల్లంఘిస్తే భారీ జరిమానా కట్టక తప్పదు. ఇందులో.. మొదటి ఉల్లంఘనకు రూ.50 వేలు, రెండో ఉల్లంఘనకు రూ. 2 లక్షలు జరిమానా ఉంటుంది. అదనంగా, వేరొకరి గుర్తింపు పత్రాలను ఉపయోగించి సిమ్ కార్డ్‌ను తీసుకుంటే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకూ జరిమానా లేదా రెండూ కలిపి భారీ జరిమానాలు విధించవచ్చని చట్టం చెబుతోంది.

# భారీగా పెరిగిన కరెంట్ వినియోగం

హైదరాబాద్, ఎండ వేడిమి కారణంగా ఎయిర్ కండిషనర్లు, కూలర్లు వంటి ఉపకరణాలను అధికంగా ఉపయోగించారు భారతీయులు. దీని వల్ల జూన్ నెలలో భారత విద్యుత్ వినియోగం దాదాపు 9 శాతం పెరిగి 152.38 బిలియన్ యూనిట్లకు (బీయూ) చేరుకుంది. అధికారిక గణాంకాల ప్రకారం 2023 జూన్‌లో విద్యుత్ వినియోగం 140.27 బిలియన్ యూనిట్లుగా ఉంది.ఒక రోజులో అత్యధిక సరఫరా (గరిష్ట విద్యుత్ డిమాండ్ తీర్చడం) 2024 జూన్‌లో 223.29 గిగావాట్ల నుండి 245.41 గిగావాట్లకు పెరిగింది. 2023 జూన్‌లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 224.10 గిగావాట్లుగా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 250.20 గిగావాట్లకు చేరుకుంది. అంతకుముందు 2023 సెప్టెంబర్‌లో 243.27 గిగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. 2024 జూన్‌లో పగటిపూట 235 గిగావాట్లు, సాయంత్రం వేళల్లో 225 గిగావాట్లు విద్యుత్ డిమాండ్ ఉంటుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. వేసవిలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 260 గిగావాట్లకు చేరుకోవచ్చని మంత్రిత్వ శాఖ అనుకుంది.జూన్ నెలాఖరులో మండే ఎండలు, తేమ కారణంగా ప్రజలు ఎయిర్ కండీషనర్లు, కూలర్లు వంటి శీతలీకరణ పరికరాలను విపరీతంగా ఉపయోగించాల్సి వచ్చింది. దీనివల్ల విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు దేశంలో విద్యుత్ డిమాండ్ కూడా పెరుగింది.రాబోయే రోజుల్లో విద్యుత్ వినియోగం స్థిరంగా కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రాను రాను ఎయిర్ కండిషనర్ల వాడకం కూడా అనివార్యమవుతుందని వారు తెలిపారు. అయితే మరికొన్ని రోజుల్లో వానలు అతిగా పడే అవకాశం ఉంది. దీంతో ఎయిర్ కండీషనర్లు, కూలర్ల వాడకం తగ్గే అవకాశం ఉంది.రాబోయే 2-3 రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాజస్థాన్, పంజాబ్, హర్యానాలోని మిగిలిన ప్రాంతాలకు మరింత ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం రానున్న మూడు రోజుల్లో రుతుపవనాలు దేశమంతా విస్తరించే అవకాశం ఉంది.

# వీకెండ్ ఎమ్మెల్యేలు...

అదిలాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో పది నియోజకవర్గాల్లో పద్దతిగా ప్రజలిచ్చిన తీర్పుతో నలుగురు బీజేపీ, నలుగురు కాంగ్రెస్, ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలిచారు. ఈ పది మందిలో సగానికి పైగా ఎమ్మెల్యేలు స్థానికులే అయినా ఆ ముగ్గురు మాత్రం పక్కా నాన్ లోకల్ అన్నట్టుగానే వ్యవహరిస్తున్నారట. ఎమ్మెల్యేలుగా గెలిచి ఏడు నెలలైనా స్థానికంగా అందుబాటులో ఉన్నది జస్ట్ పదంటే పది రోజులు కూడా లేరన్నదీ ఆ నియోజక వర్గ ప్రజల మాట. ఎన్నికల సమయంలో తప్పితే మా నేతను చూసింది అంతంత మాత్రమే అన్నది సొంత పార్టీ క్యాడరే చెవులు కొరుక్కుంటున్న పరిస్థితి. నియోజక వర్గ అభివృద్ధి కోసం కలుద్దాం అంటే స్థానికంగా అందుబాటులో ఉండటం లేదని, అత్యవసరం అయితే రాజధాని హైదరాబాద్‌కు పరుగులు తీయాల్సి వస్తుందని చెప్తున్నారట ఆ నియోజక వర్గ జనం. తీరా అక్కడికి వెళ్లినా పని అవుతుందన్న నమ్మకం ఉండటం లేదని, అంతా పీఏల రాజ్యమే సాగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఎన్నికల సమయంలో పక్కా లోకల్ అని బాస చేసి.. గెలిచాక కంటికి కూడా కనిపించకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట నియోజక వర్గ జనంఈ లిస్ట్ లో ఉమ్మడి ఆదిలాబాద్ నుండి గెలిచిన చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేలు గడ్డం బ్రదర్స్ వినోద్, వివేక్ టాప్ ప్లేస్ లో ఉండగా, నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీఎల్పీ లీడర్ మహేశ్వర్ రెడ్డి సైతం నేనేమైనా తక్కువనా అంటూ వీకెండ్ ఎమ్మెల్యేలు అన్న ముద్ర వేసుకున్నారట. వీరంతా ఎమ్మెల్యేలుగా గెలిచాక నియోజక వర్గంలో కనిపించింది లోక్ సభ ఎన్నికల ప్రచార సమయంలో మాత్రమేనట. ఎన్నికలు ముగిశాక కంటికి బంగారం అయిపోయారని చెప్తున్నారు ఆ నియోజక వర్గాల జనం. ప్రజలకు కాదు కదా కనీసం పార్టీ క్యాడర్ కు కూడా అందుబాటులో ఉండటం లేదని ఆయా నేతల పార్టీ కార్యకర్తల మాట. ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ , వివేక్ లు అయితే స్థానికంగా ఉంటాం. ఇక్కడే ఇల్లు కట్టుకుంటాం అని ఎన్నికల సమయంలో బాండ్ పేపర్ రాసిచ్చి మరీ బాస చేసి, గెలిచిన వెంటనే ఒట్టు తీసి గట్టు మీద పెట్టారన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయట. ఈ ఇద్దరు ఎమ్మెల్యే లను కలువాలంటే మూడంచెల పీఏల భద్రతను దాటాలని, గోడు వెళ్లబోసుకోవాలనుకున్నా పీఏలకే విన్నవించుకోవాలని, అదృష్టం బాగుండి పీఏలు సదరు ఎమ్మెల్యేలకు సమాచారం చేర వేస్తే సరి లేదంటే వీకెండ్ వరకు ఎదురు చూడకతప్పదని వాపోతున్నారట ఆయా నియోజక వర్గ ప్రజానికం. ఇందు కోసమేనా మిమ్మల్ని గెలిపించుకున్నది అంటూ సొంత పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా గడ్డం బ్రదర్స్ ను ఘాటుగానే విమర్శిస్తున్నారట.

అటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ సైతం వీకెండ్ ఎమ్మెల్యేగా ముద్ర పడ్డా.. నియోజక వర్గానికి వచ్చిన సమయంలో మాత్రం క్యాడర్ కంటే ఎక్కువగా జనంతో మమేకమవుతూ అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో గెస్ట్ ఎమ్మెల్యే ముద్రను చెరిపేసుకోగలగారట. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ లో మిగిలిన ఆరుగురు ఎమ్మెల్యేల్లో.. ఆదిలాబాద్, ముథోల్, బోథ్, ఖానాపూర్, సిర్పూర్, ఆసిపాబాద్ ఎమ్మెల్యేలు పక్కా లోకల్ అంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో దూసుకుపోతుండంతో, కనీసం వారిని చూసైనా మా ఎమ్మెల్యేలు మారితే అదే పది వేలు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారట ఆ మూడు నియోజక వర్గాల జనం. నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి బీజేపీఎల్పీ బాధ్యతలు చేపట్టాక బిజీబిజీగా మారారని, అయితే గడ్డం వివేక్ వెంకటస్వామి, వినోద్ లు మాత్రం పదవుల కోసం ఢిల్లీలో చక్కర్లు కొడుతున్నారని ఆరోపిస్తున్నారట సొంత నియోజక వర్గ నేతలు. నిన్నటి వరకు కొడుకు ఎంపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేసిన గడ్డం బ్రదర్స్.. తీరా ఎంపి? ఎన్నికలు ముగియడంతో మంత్రి పదవి సాధించుకునేందుకు బిజీ అయ్యారని, ఇంకా నియోజకవర్గాన్ని ఎప్పుడు పట్టించుకుంటారని ప్రశ్నిస్తున్నారట.ఒకవేళ మంత్రి పదవి దక్కితే ఈ వీకెండ్ పాలన కూడా హైదరాబాద్ నుండే సాగుతుందేమనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారట చెన్నూర్, బెల్లంపల్లి నియోజక వర్గ జనం. ఇప్పటికే మా నేతలను కలవాలంటే అయితే హైదరాబాద్ లేదంటే, ఢిల్లీ బాట పట్టాల్సి వస్తుందని, అక్కడైనా కలుస్తారని ఆశపడితే పొరపాటేనని చెప్పుకుంటున్నారంట గడ్డం బ్రదర్స్ నియోజక వర్గ జనం. చెన్నూర్ నియోజక వర్గ జనం అయితే గతంలో నాన్ లోకల్ లీడర్ ను గెలిపించుకుని ముప్పు తిప్పలు పడ్డామని, ఇప్పుడు అదే సీన్ రిపీట్ అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇక మా నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రులైతే కనీసం కంటికి అయినా కనిపిస్తారో లేదో అని చెవులుకొరుక్కుంటున్నారంట గడ్డం బ్రదర్స్ అభిమాన ఘనం. చూడాలి మరీ పదవుల పందెరంలో బిజీ అయినా ఆ ముగ్గురు వీకెండ్ ఎమ్మెల్యేలు ఇకనైనా నియోజక వర్గం పై ఫోకస్ పెడ్తారో లేక మేము పక్కా గెస్ట్ ఎమ్మెల్యేలమే అని ముద్ర కంటిన్యూ చేసుకుంటారో చూడాలి..!

# గ్యాంగ్ రేప్ చేస్తే మరణశిక్ష

న్యూఢిల్లీ: కేంద్రం తెచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు నేటి నుంచి అమలు కానున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం కొన్ని కేసుల్లో శిక్షలు కఠినం అవుతాయి. చిన్నారులపై సామూహిక అత్యాచారం చేసిన వారికి మరణ శిక్ష లేదా యావజ్జీవ శిక్ష పడనుంది. ఈ కొత్త చట్టాల ప్రకారం క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన 45 రోజుల్లోగా కచ్చితంగా తీర్పు వెలువడాలి. తొలి విచారణ జరిగిన 60 రోజుల్లోపు అభియోగాలు నమోదు చేయాల్సి వుంటుంది.

# తొమ్మిదైతే చాలు... వ్యభిచారం మొదలు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర రాజధాని.. విశ్వనగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో వ్యభిచారం కూడా విచ్చల విడిగా పెరుగుతోంది. వ్యభిచారం అనేది ఒకప్పుడు తప్పుగా భావించేవారు.. కానీ విశ్వనగరంలో అది ఇప్పుడు సర్వ సాధారణమ అయింది. వ్యభిచారం తప్పు కాదని విచ్చల విడిగా చేస్తున్నారు. ఇక అమ్మాయిలు, మహిళలు కూడా అవసరాల కోసం వ్యభిచారాన్ని ఒక సర్వీస్‌గా భావిస్తున్నారు. తద్వారా ఆదాయం పొందుతున్నారు. దీంతో నగరాల్లో రాత్రిపూట వ్యభిచారం పడగ విప్పుతోంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా వ్యభిచార ముఠాలు బహిరంగంగానే బిజినెస్ సాగిస్తున్నాయి. ఒకవైపు ఆన్‌లైన్‌లో హైటెక్ పద్ధతుల్లో.. ఇంకోవైపు మసాజ్, స్పా సెంటర్లు వ్యభిచార కేంద్రాలుగా మారుతున్నాయి ఆన్‌లైన్‌లో కొన్ని ముఠాలు డబ్బు సంపాదనే లక్ష్యంగా అమ్మాయిల ఫొటోలు అప్‌లోడ్ చేసి విటులకు ఎరవేస్తున్నాయి. ఇక కొన్ని మసాజ్ కేంద్రాలు, స్పా సెంటర్లు.. ఏజెంట్లను నియమించుకుని వ్యభిచారం గుట్టుగా సాగిస్తున్నారు. ఇందుకు వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. పోటీలు ఇలాంటి కేంద్రాలపై దాడులు చేస్తున్నా ఖరీదైన బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాల్లో ధనవంతులే లక్ష్యంగా ఇళ్ల మధ్యనే ఇలాంటి కేంద్రాలు నిర్వహిస్తున్నారు.ఇక ఈజీ మనీకి అలవాటు పడిన యువతులు, మహిళలు సొంతంగా వ్యభిచారం నిర్వహించుకుంటున్నారు. బస్టాప్‌లు, ట్యాంక్‌బండ్ ఏరియా, పార్కుల్లో తిరుగుతూ పురుషులకు గాలం వేస్తున్నారు. ఇందుకు రూ.1000 నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారు. అవసరమైన రూంలను కూడా యువతులే సిద్ధంగా ఉంచుతున్నారు. ఈమేరకు చిన్న చిన్న హోటళ్ల నిర్వాహకులతో ముందే మాట్లాడుకుంటున్నారు. కమీషన్ పద్ధతిలో రూంలను బుక్ చేయించి.. గుట్టుగా తమ దందా కొనసాగిస్తున్నారు.ఇక ఇలాంటి అమ్మాయిలు, యువతులు రాత్రి 9 గంటలకు రోడ్లపైకి వస్తున్నారు. బస్టాప్‌లు, పార్కులు, జేబీఎస్, ఎంజీబీఎస్ బస్టాండ్ల వద్ద వద్ద అడ్డా వేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చే వారికి, దూర ప్రాంతాలకు వెళ్లే వారికి వల విసురుతున్నారు. దీంతో బస్టాప్‌లలో నిలబడే మహిళలు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

# కొత్త చట్టాలకు వ్యతిరేకంగా లాయర్ల నిరసన

హైదరాబాద్: కొత్తగా ఏర్పడ్డ మూడు క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జేఏసీ నిరసన కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ హై కోర్టు ముందు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. తక్షణమే మూడు చట్టాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిపక్షాలను బయటకు పంపి...చర్చలేకుండా ఆమోదించిన చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరమైన టెక్నాలజీని సాక్షాలుగా ఉపయోగించే చట్టాలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. 90 రోజులపాటు బెయిల్ రాకుండా కస్టడీలోనే ఉంచే చట్టాలు...బలహీన ప్రజలను అక్రమంగా జైల్లో పెట్టేవని ఆరోపించారు.

# టీపీసీసీ ఛీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్..

హైదరాబాద్, పీసీసీ పగ్గాలు చేపట్టే విషయంలో రేవంత్ రెడ్డి వారసుడు ఎవరు అన్న ఉత్కంఠకు తెర పడింది. తెలంగాణ పీసీసీ నూతన అధ్యక్షుడిగా ప్రస్తుత వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ను కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసినట్లు సమాచారం. నేడు, లేక ఒకట్రెండు రోజుల్లో ఆయన పేరును కాంగ్రెస్ అధిష్టానం అధికారికంగా వెళ్లడించనుంది. పీసీసీ అధ్యక్షుడి రేసులో కాంగ్రెస్ మంత్రులు సహా ముఖ్యనేతలు కొందరు పోటీ పడ్డారు. తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి, మధుయాష్కీ గౌడ్, బలరాం నాయక్, సీతక్క పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం సాగింది. అయితే చివరికి రేసులో మహేశ్ కుమార్ గౌడ్, బలరాం నాయక్ లు పోటీ పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న సాన్నిహిత్యం, బీసీ నాయకుడు కావడం, ఎన్.ఎస్. యూ ఐ నుండి పార్టీలో ఎదిగిన నేతగా మహేశ్ కుమార్ గౌడ్ కు కలిసి వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాటు పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ కే సీఎం రేవంత్ రెడ్డి మద్ధతు తెలపడం తో పార్టీ, ప్రభుత్వం మధ్య సన్వయం చెడిపోకుండా ఇరువురు తమ బాధ్యతలను నిర్వరిస్తారన్న కారణంతో కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ మద్దతు ఇచ్చిన మహేశ్ కుమార్ గౌడ్ కే పట్టం కట్టినట్లు సమాచారం. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ఆ యా పార్టీల నుండి చేరికలు, పాత నాయకులు- కొత్తగా చేరిన నాయకుల మధ్య సమన్వయం సాధించడం కొత్త పీసీసీ చీఫ్ టాస్క్ గా అధిష్టానం సూచించినట్లు సమాచారం. అంతే కాకుండ రానున్న రోజుల్లో జరిగే సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించడం, వచ్చే శాసనసభ ఎన్నికల నాటికి కాంగ్రెస్ ను బలమైన శక్తిగా రూపొందించడం ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడి కర్తవ్యం. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్సార్ - డీఎస్ ( డి. శ్రీనివాస్) హయాంలో ఓసీ-బీసీ ఫార్ములా లా ఇప్పుడు రేవంత్ రెడ్డి ? మహేశ్ కుమార్ గౌడ్ ల జోడి కాంగ్రెస్ కు మహర్ధశ పట్టిస్తుందన్న ఆశాభావం ఢిల్లీ పెద్దలు వ్యక్తం చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. అయితే డీఎస్ సైతం నిజామాబాద్ జిల్లా నుండే పీసీసీ చీఫ్ గా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తిం చారు. ఇటీవలే ఆయన కన్ను మూసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే జిల్లా కు తిరిగి పీసీసీ పగ్గాలు దక్కడం విశేషం. శాసన సభ ఎన్నికలు,పార్లమెంట్ ఎన్నికలు ముగియడంతో ఇక సీఎం రేవంత్ రెడ్డి పాలనా పరమైన అంశాల్లో పట్టు సాధించడమే కాకుండా, ప్రజలు ఇచ్చిన వాగ్ధానాల అమలులో పని చేయాల్సి ఉంది కాబట్టి త్వరగా పీసీసీ బాద్యతలు మరొకరికి అప్పగించాలని హై కమాండ్ పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే పార్టీకి కొత్త సారధిని ఎంపిక చేసేందుకు త్వరగా నిర్ణయం తీసుకుంది. ఆషాఢమాసం రాక ముందే పీసీసీ చీఫ్ ను అంటే త్వరలోనే అధికారకంగా వెళ్లడించనున్నట్లు తెలుస్తోంది.

# 20వేల మందికి పాలిటెక్నిక్ సీట్లు కేటాయింపు

హైదరాబాద్, తెలంగాణలో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ జూన్ 30న ముగిసింది. కౌన్సెలింగ్ ద్వారా తొలిదశలో 20,890 సీట్లు భర్తీ అయ్యాయి. అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా సీటు కేటాయింపు పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ లాగిన్ ఐడీ నెం, పాలిసెట్ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ తదితర వివరాలు నమోదుచేసి అలాట్‌మెంట్ ఆర్డర్ పొందవచ్చు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 4లోగా నిర్ణీత ఫీజు చెల్లించి, సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో సీట్లు దక్కని విద్యార్థులు, కౌన్సెలింగ్‌లో పాల్గొనలేకపోయినవారు తుది విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు. జులై 15 నుంచి పాలిటెక్నిక్ విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభంకానుంది. జులై 17 వరకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించి, జులై 18 నుంచి తరగతులు ప్రారంభించనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 113 పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 28,931 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొలివిడత కౌన్సెలింగ్ ద్వారా 20,890 సీట్లు భర్తీకాగా.. 8,041 సీట్లు మిగిలిపోయాయి. మొత్తం సీట్లలో కేవలం 72.21% మాత్రమే భర్తీ అయ్యాయి. నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలలో 100 శాతం సీట్లు భర్తీఅయ్యాయి. ఇందులో 3 ప్రభుత్వ కాలేజీలు, ఒకటి ప్రైవేటు కాలేజీ ఉంది. ఇక మిగిలిపోయిన సీట్లలో 57 ప్రభుత్వ కాలేజీలలో 1941 సీట్లు, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలో 6,100 సీట్లు మిగిలిపోయాయి. ఈడబ్ల్యూఎస్ కోటాలో 658 సీట్లు భర్తీ అయ్యాయి.

జులై 7 నుంచి రెండో విడత కౌన్సెలింగ్..

ఇక జులై 7 నుంచి 16 మధ్య రెండో విడత పాలిసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. వెబ్‌ఆప్షన్ల నమోదుకు జులై 9 నుంచి అవకాశం కల్పించనున్నారు. ఆప్షన్లు నమోదుచేసుకున్నవారికి జులై 13న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందినవారు జులై 16లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక కన్వీనర్ ద్వారా ఇంటర్నల్ స్లైడింగ్ చేపట్టాలని విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. జులై 21 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ అవకాశం కల్పించనున్నారు. జులై 24లోపు సీట్లను కేటాయించి.. జులై 23న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.

కౌన్సెలింగ్ షెడ్యూలు ఇలా..

? పాలిసెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభం: 07.07.2024.
? వెబ్ ఆప్షన్ల నమోదు: 09.07.2024 నుంచి.
? పాలిసెట్ రెండో విడత సీట్ల కేటాయింపు: 13.07.2024.
? ఇంటర్నల్ స్లైడింగ్: 21.07.2024.
? స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు: 23.07.2024.

పాలిసెట్-2024 ప్రవేశ పరీక్ష ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలతోపాటు, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, పీవీ నరసింహారావు వెటర్నరీ వర్సిటీ, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులు, అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఏడాది మే 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 259 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 92,808 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్నవారిలో 82,809 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గతేడాది 1.05 లక్షల మంది విద్యార్థులు పోటీపడగా.. ఈ సారి 92 వేలకు పైగా విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పాలిసెట్ పరీక్ష పలితాలను జూన్ 3న విడుదల చేశారు. ఫలితాల్లో మొత్తం 84.20 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 69,728 మంది అర్హత సాధించారు. ఎంపీసీ విభాగంలో 84.20 శాతం, ఎమ్ బైపీసీలో 82.48 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాలిసెట్ పరీక్షకు 46,319 మంది బాలురు హాజరుకాగా.. 37,269 మంది (80.47 శాతం) అర్హత సాధించారు. ఇక 36,496 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా.. 32,459 మంది (88.94 శాతం) అర్హత సాధించారు.

# కమలంలో ఇమడ లేకపోతున్న ఈటెల

హైదరాబాద్, ఈటల రాజేందర్ మావోయిస్టు ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రి అయ్యారు. బీఆర్ఎస్ లో ఉద్యమకాలం నుంచి పనిచేసి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించక ముందు కూడా కేసీఆర్ ఈటల రాజేందర్ కు ప్రయారిటీ ఇచ్చారు. శాసనసభలో పార్టీ నేతగా అవకాశం కల్పించారు. అలా ఈటల రాజకీయ ప్రస్థానం మొదలయింది. 2014లో బీఆర్ఎస్ లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈటల రాజేందర్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా మారారు. ఆయన బీసీ వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పాటు ఉద్యమం నుంచి రావడం, మంచి వాగ్దాటి ఉండటంతో ఆయనకు అవకాశాలు అనుకోకుండానే తరముకుంటూ వచ్చాయంటారు. అయితే 2018లో రెండోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈటల రాజేందర్ కు, కేసీఆర్ కు మధ్య గ్యాప్ పెరిగింది. పార్టీ నాయకత్వంపైనే నెగిటివ్ కామెంట్స్ చేయడం మొదలుపెట్టారు. దీంతో ఈటల రాజేందర్ ను మంత్రి వర్గం నుంచి కేసీఆర్ తప్పించారు. వెనువెంటనే పార్టీ పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన ఈటల అప్పుడు జరిగిన ఉప ఎన్నికలలో విజయం సాధించారు. ఆయన బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీలోనూ నెంబర్ వన్ పొజిషన్ లో ఉండాలన్నది ఈటల రాజేందర్ కోరిక లా ఉంది. అయితే ఆ పార్టీలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళు ,, కింది స్థాయి నుంచి పైకి వచ్చిన నేతలు అనేక మంది ఉన్నారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజూరాబాద్, గజ్వేల్ నుంచి రెండుచోట్ల పోటీ చేసిన ఈటల రాజేందర్ ఓటమిపాలయ్యారు. దీంతో ఆయన తిరిగి పదవిలో ఉండేందుకు లోక్‌సభ ఎన్నికలు వచ్చాయి. ఆయన కోరుకున్నట్లుగానే మల్కాజ్‌గిరి నియోజకవర్గం అభ్యర్థిగా పార్టీ ఎంపిక చేసింది. అప్పటి వరకూ ఉన్న నేతలను పక్కన పెట్టి అధినాయకత్వం ఆయనకు టిక్కెట్ ఇచ్చింది. మొత్తం మీద ఈటల రాజేందర్ మల్కాజ్ గిరి నియోజకవర్గం ఎంపీగా గెలిచారు. అయితే ఆయన కేంద్ర మంత్రి పదవిని ఆశించారు. కానీ మోదీ సర్కార్ లో మాత్రం ఆయన ఆశించింది జరగలేదు. కేంద్ర మంత్రివర్గంలోకి కిషన్ రెడ్డిని, బండి సంజయ్ ను మోదీ తీసుకున్నారు. కె. లక్ష్మణ్ లాంటి సీనియర్ నేతలున్నప్పటికీ వాళ్లిద్దరూ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారని భావించి మోదీ వాళ్లిద్దరికే కేబినెట్ లో చోటు కల్పించారు.

ఇప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఈటల రాజేందర్ ఆశిస్తున్నట్లు కనపడుతుంది. మంత్రి పదవి దక్కకపోయినా కేంద్రంలో అధికారంలోకి మళ్లీ రావడంతో రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. అయితే బీజేపీ అధ్యక్ష పదవి కోసం అనేక పేర్లు వినిపిస్తున్నాయి. డీకే అరుణ, ధర్మపురి అరవింద్ వంటి పేర్లు కూడా వినిపిస్తుండటంతో ఈటల కొంత అసహనం ఫీలవుతున్నారని ఆయన మాటలను బట్టి వ్యక్తమవుతుంది. మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ బీజేపీ అధ్యక్షుడిగా ఏ ఫైటర్ కావాలి.. స్ట్రీట్‌ఫైటరా..రియల్ ఫైటరా.. అంటే ప్రశ్నించారు. ఐదుగురు ముఖ్యమంత్రులతో తాను కొట్లాడానంటూ తనకు తానే గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేశారు. సందర్భం వచ్చినప్పుడు కుంభస్థలాన్ని కొట్టే దమ్మున్నోడు కావాలని.. గల్లీల్లో కొట్లాడేవాళ్లు కాదని అంటూ మిగిలిన నేతలను కించపర్చే విధంగా మాట్లాడటంపై కొందరు నేతలు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. మొత్తం మీద ఈటల రాజేందర్ ఇక్కడ కూడా ఇమడలేకపోతున్నట్లే కనిపిస్తుంది.

# వీధి కుక్కల స్వైర విహారం...

హైదరాబాద్, రాష్ట్రంలో వీధికుక్కలు దాడులు ఆగడం లేదు. నగరాలతో పాటు పల్లెల్లో కూడా వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక చోట వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. కాగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఒక్క జూన్ నెలలోనే 96 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. అంటే కుక్కల బెడద ఎంత తీవ్రంగా ఉందో అర్ధమవుతుంది. ఈ కుక్కల దాడిలో చిన్న పిల్లలే కాకుండా మూగ జీవాలను సైతం వదలట్లేదని రైతులు వాపోతున్నారు.

జూన్ 28 శుక్రవారం రోజు పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లో వీధి కుక్కల గుంపు దాడిలో ఆరేళ్ల బాలుడు మృతి చెందాడు. మరో ఘటన ముత్తంగి గ్రామంలో 8 నెలల పసికందుపై కుక్క దాడి చేసింది. దీంతో ఆ చిన్నారి నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కాగా శుక్రవారం ఒక్కరోజే పటాన్ చెరు మండలంలో ఐదు వీధికుక్క కాటు కేసులు నమోదయ్యాయని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ ప్రవీణ్ తెలిపారు. జూన్ 1 నుంచి 28 వరకు 96 వీధి కుక్కల దాడి కేసులు నమోదయ్యాయని, ఒక్క పటాన్ చెరు మండలంలోనే రోజుకు ముగ్గురికి పైగా వీధి కుక్కల కాటుకు గురవుతున్నారని ఆర్ఎంఓ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన కేసులే నమోదయ్యాయని, ఇంకా చాలామంది బాధితులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, ఇతర ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కావున ఆ కేసులన్నీ నమోదైతే సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ బాధితుల్లో ఎక్కువ మంది చిన్నారులేనని అయన పేర్కొన్నారు. ఈ క్రమంలో చిన్నారులను బయటకు పంపించాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. వీధులలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పిల్లలు, మహిళలతో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని కూడా వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో పాటు ఈ దాడులలో మూగ జీవాలు మేకలు, గొర్రెల సైతం ప్రాణాలు కోల్పోతున్నాయి. శనివారం చిన్న కోడూరు మండలం గోనెపల్లిలో ఓ రైతుకు సంబంధించిన గొర్రెల మందపై కుక్కల గుంపు దాడి చేయగా 14 గొర్రె పిల్లలు మృతి చెందాయి. కాగా సుమారు రూ. 50 వేల నష్టం వాటిల్లిందని రైతు వాపోతున్నారు. ప్రతిరోజు మాంసం దుకాణాలలో వెలువడే మాంసం వ్యర్థాలను దుకాణదారులు నిర్లక్ష్యంతో ఎక్కడ పడితే అక్కడే పడేస్తున్నారు. దీంతో వీధి కుక్కలు మాంసం వ్యర్థాలను తినడానికి అలవాటు పడుతున్నాయి. మాంసం వ్యర్థాలు దొరక్కపోతే అవి క్రూరంగా మారి చిన్న పిల్లలు, మేకలు, గొర్రెలపై ఇష్టం వచ్చినట్లు దాడులు చేస్తున్నాయి. దీంతో పిల్లలు, వృద్ధులు, గ్రామాలల్లో ఒంటరిగా తిరగాలంటేనే భయాందోళన చెందుతున్నారు. ఆయా ప్రాథమిక కేంద్రాలలో వందల సంఖ్యలో కుక్క కాటు కేసులు నమోదవుతున్నాయి. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి కుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని బాధిత ప్రజలు కోరుతున్నారు. జనన నియంత్రణ చర్యలు లేకపోవడంతో వీధి కుక్కల సంఖ్య పెరుగుతుందన్నారు.

కుక్క కాటు జాగ్రత్తలు-సూచనలు

- కుక్క కరిచిన వ్యక్తి ఐదు సార్లు వ్యాక్సిన్ తీసుకోవాలి.
- కుక్క కరిచిన రోజు, మూడో రోజు, ఏడో రోజు, 14వ రోజు, 28వ రోజు రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలి.
- కుక్క కరిచిన ప్రాంతంలో రక్తస్రావం అయితే ఈ వ్యాక్సిన్ తో పాటు రెండు రోజుల లోపు ఇమ్యూనోగ్లోబిలిన్ ఇంజెక్షన్ ను కరిచినా చోట తీసుకోవాలి.
- ఈ ఇంజెక్షన్ శరీరానికి ఇమిడియట్ బస్టర్ లా పనిచేస్తుంది. దీనివల్ల రేబిస్ వ్యాధి సోకకుండా ఉంటుంది.
- రేబిస్ వ్యాధి సోకితే ప్రపంచంలో ఎక్కడ ట్రీట్మెంట్ లేదని వైద్యులు తెలిపారు

# అర్థరాత్రి కూలిన మిద్దె

మహబూబ్ నగర్: తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది.. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఇంటి మట్టి మిద్దె కూలి ముగ్గురు చిన్నారులతో సహా తల్లి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ వనపట్ల గ్రామంలో జరిగింది.. అర్ధరాత్రి నిద్రిస్తున్న వారిపై భారీ మట్టిదిబ్బలు పడటంతో గొడుగు భాస్కర్.. భార్య గొడుగు పద్మ, పిల్లలు తేజస్వీని(6), వసంత(6), రుత్విక్(4) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భాస్కర్ కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు.ఎప్పటిలాగే ఆదివారం రాత్రి భోజనం ముగించుకొని కుటుంబ సభ్యులు అందరూ నిద్రకు ఉపక్రమించారు. ముందు గదిలో గొడుగు భాస్కర్ తల్లిదండ్రులు పడుకోగా? రెండవ గదిలో భాస్కర్ తన భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రించారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఒక్కసారిగా మిద్దె కూలీ మట్టి దిబ్బలు, దూలాలు వారిపై పడిపోయాయి. మట్టి దిబ్బల కిందే ముగ్గురు పిల్లలతో సహా తల్లి తుదిశ్వాస విడిచారు. మొదట తండ్రి భాస్కర్ సైతం ప్రాణాలు కోల్పోయాడని భావించారు. శరీరంలో కదలిక కనిపించడంతో స్థానికులు ఆయనకు సీపీఆర్ నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అస్పత్రికి తరలించారు. ప్రస్తుతం భాస్కర్ అక్కడే చికిత్స పొందుతున్నారు.దీంతో వనపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముగ్గురు చిన్నారులు, తల్లి మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కళ్లముందే ఆడుకుంటు తిరిగే చిన్నారులు విగతజీవులుగా పడి ఉండడాన్ని తట్టుకోలేక గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. భారీ వర్షానికి ఇంటి మిద్దె కూలినట్లు చెబుతున్నారు.జిల్లా అస్పత్రిలో నలుగురు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న భాస్కర్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.భారీ వర్షాలతో మట్టిమిద్దె బాగా తడిసిపోవడమే ప్రమాదానికి కారణమని పోలీసులు, గ్రామస్థులు అంచనా వేస్తున్నారు. ఇటువంటి మట్టె మిద్దెలు ఉన్నవాళ్లు, పురాతన ఇళ్లలో నివసించే వారు తక్షణమే ఖాళీ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# రేవంత్ కు వ్యతిరేకంగా 38 మంది ఎమ్మెల్యేలు ?

వరంగల్, గతేడాది జరిగిన ఎన్నికల్లో విజయంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. పార్టీలో సీనియర్లను కాదని, రేవంత్ రెడ్డిని అధిష్టానం సీఎం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాజుకుందా?.. లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో పార్టీకి సీట్లు రాకపోవడమే దీనికి కారణమా అంటే ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అవుననే చెబుతోంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనితీరుపై సొంతపార్టీకి చెందిన ఎమ్మెల్యేలల్లోనే విశ్వాసం తగ్గిందని.. ఆయన అనుసరిస్తున్న విధానాలపై పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో చోటు చేసుకున్న ఘటనే దీనికి నిదర్శనమని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.వరంగల్ బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే వ్యతిరేకిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఆ పార్టీలోని మెజార్టీ ఎమ్మెల్యేలకు ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ పై సొంత పార్టీలోనే రోజురోజుకు అసమ్మతి గళం పెరుగుతుందని సుదర్శన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఆయన పార్టీ ఎమ్మెల్యేల్లోనే సగం మందికి పైగా విశ్వాసం తగ్గిందని అన్నారు. గెలిచిన 64 మందిలో కేవలం 26 మందే రేవంత్ రెడ్డి వైపు ఉన్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశార.మిగతా 38 మంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని.. అందుకు నిదర్శనమే వరంగల్ లో ఎదురైన సంఘటన అని ఆయన తెలిపారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబులకు మాత్రమే రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. అంటే.. మిగిలిన మంత్రులపై రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా అని ప్రశ్నించారు. కేబినెట్ మంత్రుల్లో ఈ ఇద్దరు మంత్రులు మాత్రమే ఆయన తీసుకుంటోన్న నిర్ణయాలను స్వాగతిస్తున్నారని పెద్దిరెడ్డి విమర్శించారు. తన సొంత పార్టీలోనే ధిక్కార స్వరం పెరిగి పోయిందని, అందుకే తన వర్గాన్ని పెంచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువా కప్పుతున్నారంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి పార్టీ ఫిరాయింపులపైనే పూర్తి దృష్టి కేటాయించారంటూ సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ కారణంగానే రాష్ట్రంలో క్రైం రేటు విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గంటకో హత్య జరుగుతుందని సుదర్శన్ రెడ్డి ఆవేదన చెందారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందంటూ సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.

# ములుగు జిల్లా మార్పు పేరు కోసం సమీకరణ

వరంగల్, ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టేందుకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభమైంది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రతిపాదన మేరకు ములుగు జిల్లా పేరును 'సమ్మక్క సారలమ్మ ములుగు'గా మార్చేందుకు సర్కారు ఈ నిర్ణయం తీసుకోగా.. మంగళవారం జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు.ప్రతి పంచాయతీ పరిధిలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి, పేరు మార్చే విషయంపై గ్రామ సభల్లో చర్చించనున్నారు. ఈ మేరకు ఎక్కడికక్కడ గ్రామ సభలు నిర్వహించాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారి ద్వారా మండల స్థాయి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేయగా.. రెండో విడతలో నారాయణ పేటతో కలిపి ములుగును 2019 ఫిబ్రవరి 16న అప్పటి సీఎం కేసీఆర్ ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేశారు. ములుగు అంతకుముందు వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో ఉండగా.. తొమ్మిది మండలాలు, దాదాపు 3 లక్షల జనాభాతో ములుగు జిల్లా ఏర్పాటైంది.దీని పరిధిలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయి గూడెం, మంగపేట, వెంకటాపురం, వాజేడు మండలాలు ఉండగా.. వాటి పరిధిలో మొత్తంగా 336 గ్రామాలు ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల పరిధిలో మంగళవారం ఉదయం నుంచే గ్రామ సభలు నిర్వహించనున్నారు.దాని ప్రకారం అధికారులు ముందుగా ములుగు జిల్లా రాజపత్రం అధికారిక ప్రచురణ ఫామ్ నెం.1 ని అన్ని గ్రామాల్లో నోటీస్ బోర్డుపై అతికించాలి. అనంతరం గ్రామంలో ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టి, ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే వాటిని సేకరించాలి. ప్రజల అభిప్రాయాలను మినిట్స్ రూపంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, సెక్రటరీ ఇద్దరూ ధృవీకరించాలి. ఆయా గ్రామ సభలను మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), మండల పంచాయతీ అధికారులు (ఎంపీవోలు) పర్యవేక్షించాలి. గ్రామ సభ పూర్తి అయిన తరువాత తీర్మాన పత్రాన్ని మండల స్థాయి అధికారులు మినిట్స్ రూపంలో జిల్లా ఆఫీసర్లకు అందజేయాల్సి ఉంటుంది.దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళా గా పిలుచుకునే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లాలోనే జరుగుతుంది. జిల్లా ప్రజలంతా సమ్మక్క సారలమ్మ తమ ఇలవేల్పుగా భావించి కొలుస్తుంటారు.దీంతోనే ములుగు ప్రత్యేక జిల్లాగా ఏర్పడినప్పటి నుంచి సమ్మక్క సారలమ్మ పేరు పెట్టాలనే డిమాండ్ ఉంది. చాలా సందర్భాల్లో ఇక్కడి జనాలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుత మంత్రి సీతక్క జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు పెట్టేందుకు కృషి చేస్తానని పలు సందర్భాల్లో హామీ ఇచ్చారు.ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి పేరు మార్పు ప్రతిపాదన పెట్టారు. ఇలా మంత్రి సీతక్క చొరవతో వన దేవతలైన సమ్మక్క సారలమ్మ పేరుతో ములుగు జిల్లాకు నామకరణం చేయనుండగా, గ్రామ సభల నిర్వహణ అనంతరం గెజిట్ విడుదల చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

# ఇంకా ప్రజల వద్దే రూ.7581 కోట్లు

ముంబై, చెలామణి నుంచి తొలగించిన రూ.2000 నోట్లలో 97.87 శాతం తిరిగి బ్యాంకులకు చేరినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. అయితే రూ.7,581 కోట్ల విలువైన నోట్లు ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ తన డేటాలో వెల్లడించింది. 2023 మే 19న చలామణిలో ఉన్న రూ. 2000 నోట్లను ఉపసంహరించుకోవాలని ఆర్‌బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే.

మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 డినామినేషన్ బ్యాంకు నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లు. జూన్ 28, 2024న వ్యాపారం ముగిసే సమయానికి రూ.7,581 కోట్లకు తగ్గిందిరూ.2000 నోట్లలో 97.87 శాతం జూన్ 28, 2024 నాటికి బ్యాంకులకు తిరిగి వచ్చినట్లు సెంట్రల్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో మార్పిడి సౌకర్యం అందుబాటులో ఉంది. మే 19, 2023 నుండి, రూ. 2000 బ్యాంకు నోట్లను మార్చుకునే సదుపాయం కూడా రిజర్వ్ బ్యాంక్ 19 ఇష్యూ కార్యాలయాల్లో అందుబాటులో ఉంది.అక్టోబర్ 7, 2023 గడువు ముగిసిన తర్వాత రిజర్వ్ బ్యాంక్ ఇష్యూ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి రూ. 2000 నోట్లను వారి బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి స్వీకరిస్తున్నాయి. ఇది కాకుండా, ప్రజలు తమ బ్యాంక్ ఖాతాలలో డిపాజిట్ చేయడానికి దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా ఆర్బీఐ ఏదైనా ఇష్యూ కార్యాలయానికి 2000 రూపాయల బ్యాంకు నోట్లను పంపవచ్చు.

# నేటి నుంచి (జులై 3) మరో క్రికెట్ పండుగ.. జులై 6న భారత్-పాక్ మ్యాచ్

టీ20 వరల్డ్‌కప్ ముగిసి వారం రోజులు కూడా గడవక ముందే మరో క్రికెట్ పండుగ మొదలైంది. దిగ్గజ క్రికెటర్లు పాల్గొంటున్న వరల్డ్ ఛాంపియన్‌షిప్ టోర్నీ ఇంగ్లండ్ వేదికగా ఇవాల్టి నుంచి (జులై 3) ప్రారంభం కానుంది.

ఈ టోర్నీలో మొత్తం ఆరు జట్లు (ఇండియా ఛాంపియన్స్, ఇంగ్లండ్ ఛాంపియన్స్, సౌతాఫ్రికా ఛాంపియన్స్, వెస్టిండీస్ ఛాంపియన్స్, ఆస్ట్రేలియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్) పాల్గొంటున్నాయి. లెజెండ్స్ క్రికెట్‌కు సంబంధించి ఈ టోర్నీని వరల్డ్‌కప్‌గా పరిగణించవచ్చు. ఈ టోర్నీలో యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, కెవిన్ పీటర్సన్, డేల్ స్టెయిన్, హెర్షల? గిబ్స్, షాహిద్ అఫ్రిది, క్రిస్ గేల్, బ్రెట్ లీ లాంటి స్టార్ క్రికెటర్లు పాల్గొంటున్నారు.

సింగిల్ రౌండ్ ఫార్మాట్‌లో జరిగే (ప్రతి జట్టు మిగతా జట్లతో తలో మ్యాచ్ ఆడుతుంది) ఈ టోర్నీ జులై 13న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. సింగిల్ రౌండ్ తర్వాత టాప్-4లో ఉండే జట్లు సెమీఫైనల్స్ ఆడతాయి. ఇందులో గెలిచిన జట్లు ఫైనల్స్‌లో అమీతుమీ తేల్చుకుంటాయి. ఈ టోర్నీలో భారత్-పాక్ మ్యాచ్ జులై 6న జరుగనుంది.

జట్ల వివరాలు..

భారత్ ఛాంపియన్స్: యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేష్ రైనా, ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప, అంబటి రాయుడు, గురుకీరత్ మాన్, రాహుల్ శర్మ, నమన్ ఓజా, రాహుల్ శుక్లా, ఆర్పీ సింగ్, వినయ్ కుమార్, ధవల్ కులకర్ణి, సౌరభ్ తివారీ, అనురీత్ సింగ్, పవన్ నేగి

ఆస్ట్రేలియా ఛాంపియన్స్: బ్రెట్ లీ, టిమ్ పైన్, షాన్ మార్ష్, బెన్ కట్టింగ్, బెన్ డంక్, డిర్క్ నాన్స్, డాన్ క్రిస్టియన్, బెన్ లాఫ్లిన్, ఆరోన్ ఫించ్, బ్రాడ్ హాడిన్, కల్లమ్ ఫెర్గూసన్, పీటర్ సిడిల్, జేవియర్ డోహెర్టీ, నాథన్ కౌల్టర్ నైల్, జాన్ హేస్టింగ్స్




ఇంగ్లండ్ ఛాంపియన్స్: కెవిన్ పీటర్సన్, రవి బొపారా, ఇయాన్ బెల్, సమిత్ పటేల్, ఒవైస్ షా, ఫిలిప్ మస్టర్డ్, క్రిస్ స్కోఫీల్డ్, సాజిద్ మహమూద్, అజ్మల్ షాజాద్, ఉస్మాన్ అఫ్జల్, ర్యాన్ సైడ్‌బాటమ్, స్టీఫెన్ ప్యారీ, స్టువర్ట్ మీకర్, కెవిన్ ఓ'బ్రియన్

వెస్టిండీస్ ఛాంపియన్స్: డారెన్ సామీ, క్రిస్ గేల్, శామ్యూల్ బద్రీ, రవి రాంపాల్, కేస్రిక్ విలియమ్స్, జాసన్ మహమ్మద్, నవిన్ స్టీవర్ట్, డ్వేన్ స్మిత్, యాష్లే నర్స్, సులీమాన్ బెన్, చాడ్విక్ వాల్టన్, జెరోమ్ టేలర్, ఫిడేల్ ఎడ్వర్డ్స్, కిర్క్ ఎడ్వర్డ్స్, జోనాథన్ కార్టర్

దక్షిణాఫ్రికా ఛాంపియన్స్: జాక్వెస్ కల్లిస్, హెర్షెల్ గిబ్స్, ఇమ్రాన్ తాహిర్, మఖాయా ంటిని, డేల్ స్టెయిన్, అష్వెల్ ప్రిన్స్, నీల్ మెక్‌కెంజీ, ర్యాన్ మెక్‌లారెన్, జస్టిన్ ఒంటాంగ్, రోరీ క్లీన్‌వెల్ట్, జెపి డుమిని, రిచర్డ్ లెవి, డేన్ విలాస్, వెర్నాన్ ఫిలాండర్, పాకిస్తాన్ ఛాంపియన్స్: యూనిస్ ఖాన్, మిస్బా ఉల్ హక్, షాహిద్ అఫ్రిది, కమ్రాన్ అక్మల్, అబ్దుల్ రజాక్, వహాబ్ రియాజ్, సయీద్ అజ్మల్, సోహైల్ తన్వీర్, సోహైల్ ఖాన్, తన్వీర్ అహ్మద్, ముహమ్మద్ హఫీజ్, అమీర్ యామిన్, షోయబ్ మాలిక్, సోహైబ్ మక్సూద్, ఉమర్గెల్ ఖాన్ అక్మల్,

# జింబాబ్వే చేరుకున్న యువ భారత జట్టు..

టీ20 వరల్డ్‌కప్-2024లో గెలిచి మంచి జోష్‌లో ఉన్న టీమిండియా.. వారం రోజుల తిరగక ముందే మరో పోరుకు సిద్ధమైంది. జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ తలపడనుంది.

అయితే ఈ సిరీస్‌కు టీ20 వరల్డ్‌కప్‌లో భాగమైన భారత ఆటగాళ్లకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ విశ్రాంతి ఇచ్చింది.

15 మంది సభ్యులతో కూడిన యువ భారత జట్టను జింబాబ్వే పర్యటనకు బీసీసీఐ పంపించింది. ఈ జట్టుకు స్టార్ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ సారథ్యం వహించనున్నాడు. జూలై 6న హరారే వేదికగా జరగనున్న తొలి టీ20తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

జింబాబ్వేకు చేరుకున్న భారత జట్టు..

ఇక ఈ సిరీస్ కోసం భారత జట్టు బుధవారం జింబాబ్వేలో అడుగుపెట్టింది. రాబర్ట్ గాబ్రియేల్ ముగాబే అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న భారత ఆటగాళ్లకు జింబాబ్వే క్రికెట్ ఘన స్వాగతం పలికింది.

ఇందుకు సంబంధించిన వీడియోను జింబాబ్వే క్రికెట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. జింబాబ్వే గడ్డపై అడుగుపెట్టిన భారత జట్టు జూలై 4న తమ తొలి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గోనుంది. ఇక



కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తన సహచర ఆటగాళ్ల కంటే ముందే న్యూయార్క్ నుంచి నేరుగా జింబాబ్వేకు చేరుకున్నాడు.

జింబాబ్వే పర్యటనకు భారత జట్టు: శుభమన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్ రెడ్డి, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్ పాండే.

# వరల్డ్ కప్ వస్తోంది.. స్పెషల్ వీడియో పోస్ట్ చేసిన బీసీసీఐ

17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది.

దీంతో యావత్ దేశం సంబరాలు చేసుకుంటోంది. టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న తర్వాత భారత జట్టు స్వదేశానికి తిరిగి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ టీ20 ప్రపంచ కప్ 2024 ట్రోఫీకి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకుంది. 'వరల్డ్ కప్ వస్తోంది' అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది.

బెరిల్ హరికేన్ ముప్పుతో మూడు రోజులుగా ద్వీప దేశం బార్బడోస్‌లో చిక్కుకుపోయిన భారత క్రికెట్ జట్టు ఎట్టకేలకు స్వదేశానికి బయల్దేరినట్లు తెలిసింది. ఇవాళ సాయంత్రం భారత జట్టు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, అనుకోని పరిస్థితుల కారణంగా వీరి ప్రయాణం కాస్త ఆలస్యమైంది. గురువారం ఉదయం 6 గంటలకల్లా ఢిల్లీలో ల్యాండ్ కానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.

కాగా, వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో గత నెల 29న శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక



స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

దీంతో 17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన.. ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది. దీంతో యావత్ భారతావని సంబురాల్లో మునిగి తేలుతోంది. ఇక సొంతగడ్డపై భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు యావత్ దేశం సిద్ధంగా ఉంది. ఇక మ్యాచ్ అనంతరం జులై 1న వారు అక్కడి నుంచి బయల్దేరి రావాల్సి ఉంది. అయితే, బెరిల్ తుఫాన్ కారణంగా అక్కడ చిక్కుకుపోయారు.

# ప్రపంచ నెంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా

ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. టీమిండియా టీ20 వైస్ కెప్టెన్ హార్దిక్ ప్యాండ్యా ప్రపంచ నెంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా నిలిచాడు.

శ్రీలంకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన పాండ్యా.. రెండు స్థానాలు మెరుగుపరుచుకొని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో ఆటు బ్యాట్‌తో, ఇటు బాల్‌తో మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టుకోగా.. అదే సమయంలో జట్టుకు అవసరమైన సమయంలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్ల తీశాడు. కీలమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు రబాడా వికెట్లు తీసి మ్యాచ్ ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు.

ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్ టెన్‌లో హసరంగ, మార్కస్ స్టోయినిస్, సికందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్క్‌రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నొర్ట్జే రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకొని రెండోస్థానానికి ఎగబాగాడు. ఇక ప్రపంచకప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకొని 12వ స్థానానికి చేరుకున్నాడు. టాప్-10 బౌలర్లలో అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదించారు. టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. ఇక శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా.. ఆఫ్ఘన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడోస్థానంలో ఉన్నాడు.

# తన పేరిట నకిలీ ఖాతా.. జస్ప్రీత్ బుమ్రా సతీమణి ఆగ్రహం!

ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత టీమ్‌ఇండియా టీ20 ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రోఫీతో టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కుటుంబం దిగిన ఫొటోలు ఓ నకిలీ ఖాతా ద్వారా నెట్టింట వైరల్‌గా మారాయి.

తన పేరుతో ఫేక్ అకౌంట్ సృష్టించడంపై బుమ్రా సతీమణి సంజనా గణేశన్ తీవ్రంగా స్పందించారు. సమాచారాన్ని దొంగలించారంటూ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా ఫైర్ అయ్యారు.

"మా కుటుంబం ఫొటోలు, సమాచారాన్ని దొంగలించి అచ్చం నా ఖాతా లాంటి మరో ఫేక్ అకౌంట్‌ను సృష్టించారు. వెంటనే దీన్ని తొలగించండి. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఆమె పోస్టు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

కాగా.. టీ20 ప్రపంచ కప్‌లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సంజనా భర్తపై ఎమోషనల్ పోస్టు చేశారు. "భారత్ జట్టు పడిన శ్రమను చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు. ఈ విజయంతో భారత్ ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఇక నా భర్త బుమ్రా పడిన శ్రమ స్ఫూర్తిదాయకం. మీరు నా వాడని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉంది" అని పేర్కొన్నారు.



హరికేన్ ప్రభావంతో బార్బడోస్‌లో చిక్కుకుపోయిన టీమ్‌ఇండియా.. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో దిల్లీకి బయలుదేరింది. ఈ నేపథ్యంలోనే అక్కడి పరిస్థితిపై కెప్టెన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే స్పందించారు. హరికేన్ సముద్ర జీవులపై తీవ్ర ప్రభావం చూపడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సముద్ర జీవుల ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇవి బార్బడోస్‌లోని పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

# ప్రధానితో సమావేశం.. ఓపెన్‌టాప్ బస్సులో పరేడ్..

టీ20 ప్రపంకప్‌ను గెలుచుకుని విశ్వవిజేతగా నిలిచిన టీమ్ ఇండియా (%ఝఎ ×అఎఖ%) జట్టు రేపు స్వదేశానికి చేరుకోనున్న విషయం తెలిసిందే. బెరిల్ హరికేన్ తుఫాను కారణంగా గత మూడు రోజులుగా బార్బడోస్‌లోనే చిక్కుకుపోయిన రోహిత్ సేన..

ఎట్టకేలకు ఇవాళ బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో భారత్‌కు బయల్దేరింది. గురువారం ఉదయం 6 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ కానుంది. ఈ నేపథ్యంలో గురువారం మొత్తం టీమ్‌ఇండియా బిజీబిజీగా గడపనుంది. ఢిల్లీలో ల్యాండ్ కాగానే.. వారంతా ఫ్రెష్ అయ్యి ముందుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలవనున్నారు. ఉదయం 9:30 గంటలకు ప్రధాని నివాసానికి వెళ్లనున్నారు. మోదీతో మీటింగ్ అనంతరం టీమ్‌ఇండియా జట్టు చార్టర్డ్ ఫ్లైట్‌లో ముంబైకి వెళ్లనుంది. అక్కడ ఓపెన్ టాప్ బస్సులో పరేడ్‌కు బీసీసీఐ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎయిర్‌పోర్ట్ నుంచి వాంఖడే స్టేడియంకు చేరుకున్న రోహిత్ సేన.. అక్కడ ఒక కిలోమీటరు మేర ఓపెన్ టాప్ బస్సులో పరేడ్ నిర్వహించనున్నట్లు సంబంధిత వర్గాలు బుధవారం వెల్లడించాయి. అనంతరం అక్కడ బీసీసీఐ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రేపటి టీమ్ ఇండియా బిజీ షెడ్యూల్ ఇదే..

భారత జట్టు గురువారం (జూన్ 4న) ఉదయం 6 గంటలకు ఢిల్లీలో ల్యాండ్ అవుతుంది.




ఉదయం 9:30 గంటలకు ప్రధాని మోదీ నివాసానికి జట్టు బయల్దేరుతుంది.

మోదీతో మీటింగ్ తర్వాత ఆటగాళ్లు ముంబైకి చార్టర్డ్ విమానంలో వెళ్తారు.

ముంబై విమానాశ్రయం నుండి వాంఖడే స్టేడియానికి చేరుకుంటారు.

అక్కడ 1 కి.మీ మేర ఓపెన్ టాప్ బస్సుపై పరేడ్ ఉంటుంది.

అనంతరం వాంఖడే స్టేడియంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారు.

కార్యక్రమం అనంతరం జట్టు సభ్యులంతా స్టేడియాన్ని వీడతారు.

# ఆ ఆరోపణలను ఖండించిన బంగ్లాదేశ్ బౌలర్

ఢాకా: టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియాతో జరిగిన సూపర్-8 మ్యాచ్ సమయంలో బంగ్లాదేశ్ వైస్ కెప్టెన్ తస్కిన్ అహ్మద్‌ను ఆ జట్టు ఎంపిక చేయలేదు. కీలకమైన ఆ మ్యాచ్‌లో అతన్ని ఆడనివ్వలేదు.

ఆ మ్యాచ్ రోజున ఉదయం టీమ్ బస్సును తస్కిన్ అందుకోలేకపోయాడు. అతిగా నిద్ర పోవడం వల్ల బస్సును మిస్సైనట్లు తెలుస్తోంది. అయితే టీమ్ బస్సు మిస్సైనా.. అతను స్టేడియంకు చేరుకున్నాడు. కానీ భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో తుది జట్టుకు తస్కిన్‌ను బంగ్లాదేశ్ ఎంపిక చేయలేదు. నార్త్ సౌండ్‌లో జూన్ 22వ తేదీన జరిగిన ఆ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 50 రన్స్ తేడాతో ఓటమిపాలైంది. ఆ మ్యాచ్‌కు కేవలం తస్కిన్ స్థానంలో బంగ్లా జకీర్ అలీని తీసుకున్నది. దీనిపై తస్కిన్ అహ్మద్ వివరణ ఇచ్చాడు. ఢాకాకు చెందిన ఓ పత్రికకు తస్కిన్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. స్టేడియంకు లేటుగా వెళ్లింది నిజమే అని, కానీ టాస్ కన్నా ముందే గ్రౌండ్‌కు చేరుకున్నట్లు చెప్పాడు. టాస్ వేయడానికి కనీసం 40 నిమిషాల ముందు గ్రౌండ్ చేరుకున్నట్లు తస్కిన్ తెలిపాడు. టీమ్ బస్సు మిస్సయ్యాయని, హోటల్ నుంచి బస్సు 8.35 నిమిషాలకు కదిలి వెళ్లిందని, అయితే గ్రౌండ్‌కు 8.43 నిమిషాలకు బయలుదేరానని, దాదాపు బస్సుతో పాటు గ్రౌండ్‌కు చేరుకున్నానని, ఆలస్యంగా రావడం వల్ల తనను జట్టుకు ఎంపిక చేయలేదన్నది నిజం కాదు అని, ఎలాగో ఆడడం లేదు కదా అని తస్కిన్ తెలిపాడు. అయితే ఆ తర్వాత జూన్ 24వ తేదీన ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌కు మళ్లీ తస్కిన్‌కు చోటు ఇచచారు.




ఈ ఘటనపై మాజీ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ స్పందిస్తూ.. తస్కిన్ క్షమాపణలు చెప్పారని, ఆలస్యంగా రావడం వల్లే అతన్ని తుది జట్టుకు ఎంపిక చేయడం కష్టమైందన్నాడు. హోటల్ నుంచి బస్సు అదే సమయానికి బయలుదేరుతుందని, టీమ్ బస్సు ఎవరి కోసం ఆగదు అని షకీబ్ చెప్పాడు. బస్సు మిస్సైనవాళ్లు మేనేజర్ కారు కానీ ట్యాక్సీలో కానీ రావచ్చు అన్నాడు. కానీ వెస్టిండీస్‌లో రవాణా చాలా కష్టమైన విషయమన్నాడు. టాస్‌కు పది నిమిషాలు ముందు అతను వచ్చాడని, కానీ అప్పుడు ఏమీ చేయలేని పరిస్థితి అన్నాడు. తస్కిన్ క్షమాపణలు చెప్పడం వల్లే అందరూ ఆ సమస్యను లైట్‌గా తీసుకున్నట్లు వెల్లడించాడు.

# ఫైనల్‌ను చివరివరకూ చూశా.. భారత్ బ్రాండ్ క్రికెట్ అద్భుతం: పాక్ పేసర్

టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించిన భారత్ రెండోసారి విజేతగా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌ను సఫారీ జట్టుపై ఏడు పరుగుల తేడాతో గెలిచింది.

పొట్టి కప్ ఫైనల్‌లో టీమ్‌ఇండియా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించిందని పాకిస్థాన్ స్టార్ పేసర్ షహీన్ అఫ్రిది ప్రశంసలు కురిపించాడు. యూఎస్‌ఏ, భారత్ చేతిలో ఓటమితో పాక్ గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటిముఖం పట్టిన సంగతి తెలిసిందే.

"ఫైనల్ మ్యాచ్ మొత్తం చూశా. చాలా ఆస్వాదించా. రెండు జట్లూ అద్భుతంగా ఆడాయి. అయితే, ఒత్తిడిని తట్టుకొని ఏ జట్టు రాణిస్తుందో, అదే విజేతగా నిలుస్తుంది. టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లోనూ ఇదే జరిగింది. భారత్ తన బ్రాండ్ క్రికెట్‌తో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. కప్‌ను అందుకొనేందుకు దాయాది దేశానికి అన్ని అర్హతలూ ఉన్నాయి. టీ20 ప్రపంచకప్‌లో బలమైన జట్లే తలపడ్డాయి. మేం కూడా చాలా పొరపాట్లు చేశాం. వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది. మరింత శ్రమిస్తే ఫలితాలు అనుకూలంగా వస్తాయనడంలో సందేహమే లేదు" అని షహీన్ వ్యాఖ్యానించాడు.

జట్టులో రాజకీయాలపై రిజ్వాన్ స్పందన

జట్టు ఎంపిక నుంచి ఆటగాళ్ల మధ్య సరైన సంబంధాలు లేవని వస్తున్న ఆరోపణలపై పాక్ వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్ స్పందించాడు. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన తమ జట్టు తొలి దశలోనే నిష్క్రమించడంతో రాజకీయాలు ఎక్కువయ్యాయనే విమర్శలూ వచ్చాయని పేర్కొన్నాడు.




"జట్టులో రాజకీయాలు ఉండటంతో ప్రదర్శన దారుణంగా ఉందని రకరకాల ఆరోపణలు వచ్చాయి. ఆటగాళ్ల మధ్య విభేదాలు ఉన్నాయని గుసగుసలు విన్నాం. మా మధ్య ఏమైనా ఉంటే వరల్డ్ కప్ ముందు మ్యాచుల్లోనూ ఓడిపోవాలి కదా. ఇదే జట్టుతో మేం గతంలో సెమీస్, ఫైనల్స్‌కు కూడా చేరాం.

అయితే, ట్రోఫీలను గెలవలేదనేది మాత్రం వాస్తవమే. అంచనాలను అందుకోవడంలో మేం విఫలమయ్యాం. ఆటగాడు ఎవరైనా సరే.. విమర్శలు ఎదుర్కోకపోతే విజయవంతం కాలేడు. టీ20 ప్రపంచకప్‌లో అభిమానులను నిరాశపరిచాం. మా ఓటమికి చాలా కారణాలు ఉన్నాయి" అని రిజ్వాన్ తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**